

## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 22 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 167 | పేజీలు : 12 | వెల : 5/-

## పసి పిల్లలపై లైంగిక దాడులు

- 33మంది బాలలకు నరకం చూపిన దంపతులు
- మరణశిక్ష విధించిన సిబిఐ కోర్టు

**లక్నో :** అభంశుభం తెలియని పసి పిల్లలపై కొందరు మానవ మృగాలు లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేసులో దంపతులకుమరణశిక్ష పడింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి కోర్టులు సైతం కఠిన శిక్షలు విధిస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఓ కేసు విషయంలో దంపతులకు మరణశిక్ష పడింది. పదేళ్లలో 33 మంది బాలురపై లైంగిక దాడికి పాల్పడటంతో పాటు, ఆ దృశ్యాలను చిత్రీకరించి విదేశాలకు పంపించిన ఈ నరరూప రాక్షస దంపతులకు సరైన శిక్షపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్ భవాన్.. చిత్రకూట్ జిల్లాలో గతంలో నీటి పారుదల శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా

మిగతా 2వ పేజీలో..



## చొరబాటుదార్లను దేశం నుంచి తరిమేస్తాం

- ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక



**గౌహతి, నీలగిరివార్త :**

నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాట ు దారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్


మిగతా 2వ పేజీలో..

## దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

2 లో..

- ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్
- నిఘా వర్గాల హెచ్చరికలు జారీ
- ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర





## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

- సుంకాలు వెంటనే అమల్లోకి..
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్?హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

మిగతా 2వ పేజీలో..

## 1,100 ఫైల్స్ దగ్ధం

- డేటా రికవరీ చేయడం కష్టం
- కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ఎంతో ముఖ్యం
- నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై ప్రత్యేక బృందం




**హైదరాబాద్, నీలగిరివార్త :**

నాంపల్లి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 1,100 ఫైల్స్ దగ్ధం అయినట్లు నాగ్‌పూర్ నుంచి వచ్చిన స్పెషల్ టీం గుర్తించింది. ఈ దగ్ధమైన ఫైల్స్‌లోని డేటా రికవరీ కోసం ఆ బృందం ఎంతో తీవ్రంగా ప్రయత్నించింది. తాజాగా ఈ ఫైల్స్‌లోని డేటా రికవరీ చేయడం కష్టమని ప్రత్యేక బృందం తేల్చి చెప్పింది. ఈ ఫోరెన్సిక్

మిగతా 2వ పేజీలో..

## గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

- కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
- పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో

మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి వెంటనే స్పందించారు
- పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి
- పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొన సాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతా యని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు విని యోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగిం చిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్ప టికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును విని యోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొను గోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీక రించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసు కొని కొనుగోళ్ల గడువును పొడిగిం చాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు

మిగతా 2వ పేజీలో..



## కామారెడ్డి ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి

- కాంగ్రెస్ కార్యకర్తల దాడితో ఉద్రిక్తత
- పరస్పరం దాడి చేసుకున్న బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు
- పోలీసులు రంగంలోకి దిగడంతో అదుపులోకి పరిస్థితి


**కామారెడ్డి, నీలగిరివార్త :**

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డి కారును భాజపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం ఉద్రిక్తతలకు

మిగతా 2వ పేజీలో..

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




**హైదరాబాద్, నీలగిరివార్త :**

కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని

మిగతా 2వ పేజీలో..

## పరిశుభ్రతకు ఏపీ పెద్దపీట

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే
- స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్రతో చెత్త పరివేత చేపట్టాం
- వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి



**పల్నాడు(ఏపీ), నీలగిరివార్త :**

గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా

మిగతా 2వ పేజీలో..

## అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

- డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డిసిసి అధ్యక్షుల శిక్షణలో సిఎం రేవంత్ రెడ్డి



**వికారాబాద్, నీలగిరివార్త :**

భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉం దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలి పారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వ సించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరు గుతోందని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీఎం

మిగతా 2వ పేజీలో..

## ప్రధాని నివాసం కోసం మురికివాడలు ఖాళీ

- ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు
- దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ



2 లో..

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

**అంతర్జాతీయ పరిణామాలతో పైపైకి..**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ వారం మధ్యలో కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి, శనివారం ఉదయం మరోసారి పెరిగింది. దేశం లోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు) ధర రూ.1,57,380 వద్ద స్థిరపడింది. ఇక ఆభరణాల తయారీలోవాడే 22క్యారెట్ల బంగారంధర 10గ్రాములకు రూ.1,44,260 గా ఉంది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, శుక్రవారంతో పోలిస్తే 24 క్యారెట్ల బంగారంపై రూ.880, 22 క్యారెట్లపై రూ.800 మేర పెరిగింది. దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,520 ఉండగా, ముంబైలో రూ.1,57,370, చెన్నైలో రూ.1,57,300గా నమోదైంది.

# పరిశుభ్రతకు ఏపీ పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్దులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటీషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అనాన్రు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి

మొదటిపేజీ తరువాయి..

దారితీసింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేత గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రయత్నించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రభుత్వ, అరోరా కాలేజీ భూములను వెంకట రమణారెడ్డి కబ్జా చేశారని షబ్బీర్ ఇటీవల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన వెంకట రమణారెడ్డి.. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని.. సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శిశుమందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు రాకుండా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు సవాలును స్వీకరించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ కార్యకర్తలు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ముదరడంతో మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కారును బోల్తా పడేశారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

మొదటిపేజీ తరువాయి..

వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు.

# తండ్రి గుడిసెలు వేస్తే, తనయుడు తీపిస్తున్నారు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** దౌర్జన్యాలను అడ్డుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహా మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధు, బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు శంకర్ అన్నారు. క్యాతనపల్లి పురపాలక సంఘ మున్సిపల్ చైర్మన్,వైస్‌చైర్మన్ ఎన్నికల అగ్గిరజేస్తున్న నేపథ్యంలో సుమన్ అరెస్ట్ అనంతరం బి.ఆర్.ఎస్ అలాగే సిపిఐ కౌన్సిలర్లను క్యాంపులకు తరలించారు. గెలుపొందిన ఓ కౌన్సిలర్ ఇంటిపై సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం దాడి చేసి విలువైన టెంట్‌హౌస్, వేడుకల కోసం వినియోగించే సామాగ్రిని ధ్వంసం చేశారని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మిర్యాల రాజిరెడ్డి సహా పలువురు నాయకులు శనివారం ఉదయం బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గృహంలో



ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ లపై మండిపడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు సింగరేణి సంస్థ అధికారులు ఉద్యోగులను వాడుకుంటూ కౌన్సిలర్ల ఇళ్లపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దశాబ్దాల క్రితం పొట్ట చేత పట్టుకొని గ్రామాల నుంచి వచ్చి బొగ్గు గనుల్లో రక్తం ధారపోసి సింగరేణి సిరుల తల్లి సిరులు అందించింది కార్మికులు అని అన్నారు. వలస వచ్చిన కార్మిక కుటుంబాలకు తదనంతరం నౌకర్‌లకు నోచుకోక మరో ప్రాంతానికి వెళ్ళలేక ఈ నెలను నమ్ముకొని ఇక్కడే అనేక కుటుంబాలు ఉంటున్నాయి అని అన్నారు. అలాంటి కుటుంబాల పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతూ ఉద్యోగులను ఉసిగొల్పుతున్నారని అన్నారు. తమ విధులను సక్రమంగా నిర్వహించాల్సిన పోలీసులు అక్రమంగా వ్యవహరిస్తున్నారని పోలీస్ వ్యవస్థ పై తీవ్రంగా ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు జీతాలు ఇవ్వలేని స్థితికి చేరిందని సింగరేణి సంస్థ కాంగ్రెస్ ఖజానాగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ క్యాతనపల్లి మున్సిపల్ సొంతం చేసుకోవాలని అరాచకం చేస్తున్నారని అన్నారు. కాకా వెంకటస్వామి గుడిసెలు వేసి నీడ ఇచ్చారని మంత్రి వివేక్ గుడిసెలు తీసివేయాలని ఆదేశాలు ఇస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

# ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్


- ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్
- నిఘా వర్గాల హెచ్చరికలు జారీ
- ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

# ప్రధాని నివాసం కోసం మురికివాడలు ఖాళీ

- ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు
- దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో పరధాని నూతన నివాస నిర్మాణ ప్రభావం.. దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మురికి వాడల్లో నివాసముంటున్న కుటుంబాలపై పడింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారిని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. అక్కడి నుంచి ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించింది. దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు అందాయని తెలుస్తున్నది. అయితే కచ్చితమైన గడువు తేదీని పేర్కొనకపోవడం, పునరావాసంపై ఎలాంటి స్పష్టతా లేకపోవడంతో అక్కడి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాని నూతన నివాసం నిర్మాణం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నోటీసులు వచ్చినట్టు అంతా భావిస్తున్నారు. రేస్‌కోర్స్ రోడ్ వెంట ఉన్న భాయిరామ్ క్యాంప్, మస్జీద్ క్యాంప్, డిఐడి క్యాంప్ నివాసితులకు ఈ నోటీసులు అందినట్టు సమాచారం. నోటీసులో ఆ భూమిని ప్రభుత్వానికి



చెందినదనీ, ఇకపై అక్కడ నివసించడం అనధికారికంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదేశాలను పాటించకపోతే చట్ట ప్రకారం అక్కడి నుంచి తొలగింపు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు.ఈ నోటీసుతో అక్కడి స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది నిరుపేదల అక్కడ నివసిస్తూ సమీప ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. ఖాళీ చేయాల్సిన గడువు, పునరావాసం, ప్రత్యామ్నాయాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని వారు అంటున్నారు. కాగా వారు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి.. పునరావాసంపై స్పష్టత కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఈ చర్యలు రాజధాని సెంట్రల్ జోన్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విస్తృత ప్రణాళికలో భాగమని అధికారులు తెలిపారు.

# గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

మొదటిపేజీ తరువాయి..

కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు.

# రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

మొదటిపేజీ తరువాయి..

సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రం లో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి కోరారు. అలాగే కేంద్ర మం త్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయ డం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవి ధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కొనుగోలు చేయ డం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికా రులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు.

# పసి పిల్లలపై లైంగిక దాడులు

మొదటిపేజీ తరువాయి..

పనిచేశాడు. ఆ సమయంలో తన భార్య దుర్గావతితో కలిసి 2010-2020 మధ్య.. బందా, చిత్రకూట్ ప్రాంతాల్లో బాలురపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. వీరి దారుణాలకు బలైన వారిలో మూడేళ్ల వయసు చిన్నారులు కూడా ఉన్నారు. ఆన్‌లైన్ వీడియో గేమ్స్, బహుమతులు, తినుబండారాల పేరుతో పిల్లలను మభ్యపెట్టి ఇంటికి రప్పించి ఈ దారుణాలకు ఒడిగట్టారు. ఈ దంపతుల దారుణాలకు సంబంధించిన 2 లక్షల వీడియోలు, ఫొటోలను ఇంటర్నెట్ ద్వారా 47 దేశాలకు పంపించారు. నిందితులపై సీబీఐ 2020 అక్టోబరులో కేసు నమోదు చేసింది. మైనర్ బాధితుల పట్ల సీబీఐ దర్యాప్తు సున్నితంగానే కొనసాగింది. రామ్ భవాన్, అతడి భార్యపై 2021 ఫిబ్రవరిలో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ దంపతుల నుంచి ప్రాణాలతో బయటపడిన పిల్లల్లో కొందరి ప్రైవేట్ భాగాలపై గాయాలు అయ్యాయని, వారిలో కొందరు ఏళ్ల తరబడి ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఐదేళ్ల పాటు యూపీలోని పోక్సో కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. తాజాగా కోర్టు తుది తీర్పును వెల్లడించింది. దీన్ని అత్యంత అరుదైన కేసుగా పోక్సో కోర్టు అభివర్ణించింది. ఈ కేసులో నిందితులైన మాజీ ఇంజినీరు దంపతులకు మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అలానే బాధితులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# చొరబాటుదార్లను తరిమేస్తాం

మొదటిపేజీ తరువాయి..

కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

మొదటిపేజీ తరువాయి..

విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్? పోస్ట్?లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్?హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్?లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్?హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్? అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్?తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్?హౌస్?లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్?తో ట్రేడ్? డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు.

# 1,100 ఫైల్స్ దగ్ధం ..

మొదటిపేజీ తరువాయి..

సైన్స్ ల్యాబ్‌లో వివిధ కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో వెంట్రుకలు, ఎలక్ట్రానిక్ డివైజ్‌ల విశ్లేషణ, రక్తం, వేలిముద్రలు, బుల్లెట్లు, లేదా డీఎన్ఏ నమూనాలు, ఆయుధాలు, డాక్యుమెంట్లు ఫోర్జరీ జరిగాయా లేదా ప్రతీది ఇతర అన్ని ఆధారాలను ల్యాబ్‌లోనే పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ ఆధారాలు ఎన్నో కోర్టు తీర్పుల్లో కీలకంగా ఉంటాయి. కానీ ఈ ప్రమాద ప్రభావం వల్ల కేసుల దర్యాప్తుపై ఎంత వరకు పడనుందనేది ఆందోళనకరమైన విషయం.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## శ్రీ రాజరాజేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కోన దుర్గయ్య ఆధ్వర్యంలో వినతి

- ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కోన దుర్గయ్య ఆధ్వర్యంలో కలిసి యూనియన్ కొరకు స్థలం కేటాయించాలని అలాగే యారాన్ డిపోలోని సమస్యను వాహనాలను మార్కెట్ యార్డులో పెట్టుకోవడానికి పర్మిషన్ కొరకు ఎమ్మెల్యే శ్రీనివాస్ కి కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోన దుర్గయ్య ఉపాధ్యక్షులు తోట కనకయ్య క్యాషియర్ చిదురాల లక్ష్మణ్ చిదురాల విక్రమ్ రైటర్ జక్కుల మహేష్ సభ్యులు గస్కంటి అశోక్ దుర్గం శ్రీనివాస్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఈరోజు 126 - జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప వద్ద గల సంస్కృతి హై స్కూల్ నందు మల్లారెడ్డి హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (నార్త్) సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరుపేదలు అత్యధికంగా నివసించే జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న సంస్కృతి హై స్కూల్ యాజమాన్యానికి, మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ల బృందానికి, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (నార్త్) సభ్యులకు నా అభినందనలు. ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గడ్డమీది బాల్ రాజ్, కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఆజం, మెట్ల శ్రీను, త్రివేణి, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బి.ఆంజనేయులు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, వినోద్ జాదవ్, సిహెచ్.



నరసింహులు, ఎస్. ఆర్. భాషా, మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ల బృంధం తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపల్ చైర్మన్ గా పుల్కం రాజు పదవి బాధ్యతలు స్వీకరణ అధికారిక కార్యక్రమం

- అన్ని వార్డుల కౌన్సిలర్లు అధికారికంగా స్వీకరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణ అభివృద్ధికి నూతన దిశగా పురపాలక సంఘంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పురపాలక సంఘ చైర్మన్ గా పుల్కం రాజు 25 వ వార్డు కొక్కుల బాలకృష్ణ మరియు అన్ని వార్డుల కౌన్సిలర్లు శనివారం ఉదయం 10.00 గంటలకు అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. పదవీ స్వీకార అనంతరం పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన వర్గాలు వెల్లడించాయి. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని పుల్కం రాజు తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది ఇచ్చట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ పాలకవర్గం మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు వేములవాడ పట్టణంలోని 25 వార్డు ప్రజలు తదిరులు పాల్గొన్నారు.









# మధ్యప్రదేశ్ బుద్ధ ధర్మ ప్రచార సమితి యాత్ర

## - ఎల్కతుర్తికి రాక అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రారంభమైన బుద్ధ ధర్మ ప్రచార సమితి రాష్ట్ర యాత్ర హనుమకొండ జిల్లాలో ఘనంగా కొన సాగుతోంది యాత్ర బృందం శనివారం ఎల్కతుర్తి మండలంకు చేరుకొని స్థానికుల ఆదరణ మధ్య కార్యక్రమాలు నిర్వహించింది ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహంను సందర్శించిన యాత్ర బృందం ఘనంగా నివాళులర్పించింది విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు అనంతరం అంబేద్కర్ ప్రాంగణాన్ని పరిశీలించిన నాయకులు అక్కడి స్వచ్ఛత అభివృద్ధి పనులను అభినందించారు ప్రాంగణం ఎంతో అందంగా సక్రమంగా నిర్వహించబడుతున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగింది బుద్ధ ధర్మ ప్రచార సమితి నాయకులు హోజాము సౌరబ్, కేశవ, సోమకుమార్, జోడమజి రాహుల్, సుమన్ భాయ్, రేణుకుంట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక బౌద్ధ సంఘ సభ్యులు, అంబేద్కర్ అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ బౌద్ధ ధర్మంలోని సమానత్వం, మానవతా విలువలు సమాజానికి మార్గదర్శకాలు అని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, విద్య, సంఘటిత శక్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు రాష్ట్ర వ్యాప్తంగా బుద్ధ ధర్మ ప్రచారం చేసి యువతలో చైతన్యం కల్పించడమే తమ యాత్ర ప్రధాన లక్ష్యమని వెల్లడించారు కార్యక్రమం అనంతరం బుద్ధ వందనాలతో ముగిసింది“





# “యూరియా యాప్‌తో రైతులకు ‘అగ్ని పరీక్ష’

## - యూరియా యాప్ వైఫల్యం పై బీజేపీ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు ఆగ్రహం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

యూరియా సరఫరాలో పారదర్శకత పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు వరంగా కాక భారంగా మారిందని బీజేపీ మండల ఎస్సీ మోర్చ అధ్యక్షుడు చదిరం రాకేష్ తీవ్రంగా మండిపడ్డారు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, యాప్ అమలులో ఉన్న లోపాలను దాచిపెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేస్తున్నప్పటికీ సరఫరా ఆలస్యమవుతోందని, కొందరు రైతులు పలుమార్లు రైతు వేదికల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు “యాప్ ప్రచారం గట్టిగా చేస్తున్నారు కానీ రైతులకు యూరియా మాత్రం దొరకడం లేదు” అని విమర్శించారు గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు సర్వర్ డౌన్ అవడం ఓటీపీ రాకపోవడం వంటి కారణాలతో రైతులు రోజులు తరబడి తిరుగుతున్నారని ఆరోపించారు పంటల కీలక దశలో యూరియా కోసం రైతులు రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు ఆందోళనకరమని పేర్కొన్నారు“ పంటలేమో ఎండిపోతున్నాయి యాప్ మాత్రం తిరుగుతోంది” మండలంలోని ఒక చిన్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ “మూడుసార్లు యాప్ లో నమోదు చేశాం ప్రతి సారి ఏదో లోపం చూపిస్తోంది పంటకు ఇప్పుడే ఎరువు అవసరం ఆలస్యం అయితే నష్టం మాది ” అని వాపోయాడు మరో వృద్ధ రైతు మాట్లాడుతూ “మాకు స్మార్ట్‌ఫోన్ లేదు పిల్లలపై ఆధారపడాల్సి వస్తోంది యాప్ లేకుండా యూరియా ఇవ్వమంటే ఇవ్వడం లేదు” అని తెలిపారు బీజేపీ మండల ఎస్సీ మోర్చ చదిరం రాకేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మరియు చిన్న రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నేలమీద పరిస్థితులు తెలుసుకోకుండా డిజిటల్ గణాంకాలతో మాయచేస్తోందని ఆరోపించారు కొరత లేదంటే క్యూలు ఎందుకు? “రాష్ట్రంలో యూరియా కొరత లేదని చెబుతున్నారు అయితే రైతు వేదికల వద్ద కనిపిస్తున్న క్యూలు ఏంటి? సర్వర్ సమస్యలే అయితే వెంటనే పరిష్కారం ఎందుకు చూపడం లేదు?” అని ప్రశ్నించారు బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలనే పేరుతో రైతులపై అదనపు భారం



మోపడం సరికాదని యాప్‌లో లోపాలు సరిచేసే వరకు యాఫ్ లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## బ్రహ్మా కుమారిస్ అద్వర్యంలో రక్తదాన శిబిరం -పాల్గొన్న రామప్రభు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హుడా కాలనీ బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్రాహ్మ కుమారిస్ సంస్థ రక్తదాన శిబిరాన్ని చందానగర్ డివిజన్ లోని దీప్తి శ్రీ నగర్ లో విజయవంతంగా నిర్వహించింది. ఈ శిబిరం సమాజ సేవా భావంతో, ప్రాణాలను రక్షించాలనే మహత్తర లక్ష్యంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ అట్టేపల్లి రామప్రభు హాజరై రక్తదానం చేసిన దాతలను అభినందించారు. రక్తదానం మహాదానం అని, ప్రతి యువకుడు సమాజ సేవలో భాగస్వామి కావాలని ఆయన సూచించారు. ఈ శిబిరం నిర్వహణలో సిస్టర్ శైలజ ముఖ్య పాత్ర పోషించారు. మొత్తం 25 మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఈ మహత్తర సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాతలకు, వాలంటీర్లకు మరియు సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ లీడర్ అనిల్ కుమార్ కు అండగా నిలిచిన మైనంపల్లి హనుమంతరావు

- ముస్లిం మైనార్టీలకు ద్విచక్ర వాహనాలు పంపిణీ

**మల్కాజిగిరి నీలగిరి వార్త**



గౌతమ్ నగర్ 182 డివిజన్లో మైనంపల్లి హనుమంత రావు పర్యటించడం జరిగింది. దయానంద్ నగర్ లో నివాసం ఉంటున్నటువంటి కాంగ్రెస్ పార్టీ లీడర్ అనిల్ కుమార్ కి గత కొద్దిరోజుల నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నటువంటి అనిల్ ని పరామర్శించి అతని హాస్పిటల్ ఖర్చు సహాయం చేస్తానని చెప్పడం జరిగింది... ముస్లిం మైనార్టీలకు ద్విచక్ర వాహనాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మన ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మైనంపల్లి హనుమంత రావు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# దిల్సుఖ్ నగర్ లో ఘనంగా 'ధనిక సిల్వర్ జ్యువెలరీ' షోరూం ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త:**

దిల్సుఖ్ నగర్ బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధనిక సిల్వర్ జ్యువెలరీ షోరూంను నిర్వాహకులు శనివారం ఘనంగా ప్రారంభించారు. వెండి ఆభరణాల ప్రేమికులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు 'ధనిక సిల్వర్ జ్యువెలరీ' తన అద్భుతమైన కలెక్షన్లతో సిద్ధమైంది. వెండి మెరిసే చోట అనే నినాదంతో, నాణ్యత మరియు కళాత్మకత కలబోసిన సరికొత్త డిజైన్లను సంస్థ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా నిర్వాహకుడు కె. మధుబాబు మాట్లాడుతూ..ప్రతి సందర్భానికి తగినట్లుగాపెళ్లిళ్లు, పండుగలు మరియు రోజువారీ వాడకానికి అనువైన మోడ్రన్ మరియు ట్రెడిషనల్ వెండి ఆభరణాలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు.అత్యున్నత ప్రమాణాలతో కూడిన వెండితో తయారు చేసిన ఆభరణాలు తమ షోరూంలో లభిస్తాయని తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, అత్యంత నైపుణ్యం కలిగిన కళాకారులచే రూపొందించబడిన ప్రత్యేకమైన ఆభరణాలను తక్కువ ధరకే అందించడమే మా లక్ష్యం అని మధుబాబు తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా పలు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కోసం మరియు సరికొత్త



కలెక్షన్లను వీక్షించడానికి మా షోరూమ్‌ను సందర్శించగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖవనస్థలిపురంలో ఘనంగా జోయాలుక్కాస్ నూతన షోరూమ్ ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త, :**

ప్రముఖ ఆభరణాల సంస్థ జ్యాలుక్కాస్ వనస్థలిపురంలో కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై నిర్వాహకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. వినియోగదారులకు ప్రపంచ స్థాయి కొనుగోలు అనుభూతిని అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక సౌకర్యాలతో ఈ షోరూమ్‌ను రూపకల్పన చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాలమైన ప్రాంగణం, ఆకర్షణీయమైన అంతర్గత అలంకరణలు, గోల్డ్, డైమండ్, ప్లాటినం, ప్రెషస్ స్టోన్స్, సిల్వర్ ఆభరణాలకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని గోల్డ్, డైమండ్, ప్లాటినం, ప్రెషస్ మరియు సిల్వర్ ఆభరణాలపై మజూరీ ఛార్జీలపై (వీ.ఏ) 40 శాతం తగ్గింపును ప్రకటించారు. ఈ ఆఫర్ మార్చి 8 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు.సంస్థ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర పరిసర ప్రాంతమైన వనస్థలిపురంలో తమ ఉనికిని విస్తరించడం ఆనందంగా ఉందన్నారు.




నాణ్యత, విశ్వసనీయత, విభిన్న నమూనాలతో వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ వేడుకలకు పెద్ద సంఖ్యలో వినియోగదారులు హాజరై కొత్త సేకరణలను వీక్షించారు. కొత్త షోరూమ్ నగర ఆభరణాల వ్యాపార రంగానికి మరింత ఉత్సాహాన్ని తీసుకురానుందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-21 నీలగిరి వార్త, :**

సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఇందులో భాగంగా డెబ్బైరకాల వంటకాలను చేసి, వాటిని చిట్టీలలో రాసి లాటరీ తీసి ఉపాధ్యాయులు విద్యార్థులు ఎవరికి ఏ వంటకం వస్తే వాళ్ళు ఆ వంటకం ను ఇంటివద్ద తయారు చేసుకొని రావడం జరిగింది. సేమ్యా ఉక్మా , పూరి, ఉక్మా, గులాబ్ జామ్, పునుగులు, నువ్వుల లడ్డు, సిరా, ఆలూ బజ్జీ, సొరకాయ గారెలు, పరమాన్నం,అటుకులు, పాప్ కార్న్, కంద గడ్డ, పల్లీ పట్టీలు , బూరెలు , టమాటా రైస్ , సెనగలు , పుట్నాల లడ్డూ , చపాతీ, మిర్చి బజ్జీ, బీట్ రూట్ హల్వా, బొంది లడ్డూ, డాబాల్కా మీట, పాయసం, పులిహోర , మక్క గారెలు , డ్రై ఫ్రూట్ లడ్డూ , గుడాలు, బెల్లన్నం, మినుప వడలు , బొండా , సగ్గు బియ్యం పాయసం , పకోడీ, స్వీట్ కార్న్, బాదుషా, చేగోడీలు, ప్యాలాల లడ్డు, పాలక్ పకోడీ తదితర సంప్రదాయ వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రపంచం లో ఏ జీవి కూడా ఆహారం తీసుకోకుండా జీవించలేదని, అందుకే అన్నం పర బ్రహ్మ స్వరూపం అని, పెద్దలు అంటే ఆహారం అనేది సాక్షాత్తూ పరబ్రహ్మ యొక్క రూపం అని అర్థం అన్నం బ్రహ్మేతి వ్యజానాత్" అని కూడా చెప్పబడింది అంటే "ఆహారమే బ్రహ్మ" అని అర్థం మన ఉపనిషత్తుల్లో ఆహారానికి అంతటి ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. ఫుడ్ ఫెస్టివల్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే నేటి సమాజంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ఏ విధమైన ఆహార పదార్థాలను తయారు చేసుకోవాలని, జంక్ ఫుడ్ వలన జరిగేటువంటి అనర్థాలను వివరించడం దీని ఉద్దేశం అని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు. మన పాఠశాల జిల్లాలో ఐదవ స్థానం లో ఉండడం గొప్ప విషయం అని, రానున్న రోజుల్లో మొదటి స్థానం లో నిలపడానికి ఉపాధ్యాయులకు తన సహకారం తప్పక ఉంటది అని అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు తాము తయారు చేసుకొని వచ్చిన వంటకాలను ప్రదర్శించారు.అనంతరం సర్పంచ్ దంపతులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి రజని, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దండవేణి స్వప్న , ఉపాధ్యాయులు డి రవీందర్, ఎన్ శ్రీలత , ఎం వెంకటస్వామి , టి తిరుపతి రావు , అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత , ఫ్రీ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష





తల్లిదండ్రులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి

## - గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

**నీలగిరి వార్త, :జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21**

పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు.కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరిం చాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు.



ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని తెలిపారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్ లో స్థిరపడిన తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు.

# చిత్రలేఖనంలో సత్తా చాటిన గాదె సాహితీ

## - కలర్ అండ్ క్లిక్ కాంటెస్ట్ లో ప్రథమ బహుమతి


**హైదరాబాద్ నీలగిరి వార్త ఫిబ్రవరి 20:**

సిప్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ అండ్ క్లిక్ కాంటెస్ట్ కాంపిటీషన్ లో గాదె సాహితీకి ప్రథమ బహుమతి లభించింది. ఈసందర్భంగా శ్రీసాయి వాణి గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్, అంజన్ రెడ్డి కాంపిటీషన్ లో ఘనత చాటిన, విద్యార్థిని విద్యార్థులకు విన్నర్ సర్టిఫికేట్ లను అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ అంజన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను చైతన్య పరుచుటకు, వారిలో దాగివున్న కళలను వెలికితీయుటకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. ఈకార్యక్రమం నిర్వహిస్తున్నా సిప్ అకాడమీ వారికి అభినందనలు తెలిపారు.



# కాల్వ శ్రీరాంపూర్లో నీటి వనరుల అభివృద్ధి పనులు వేగవంతం

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 21 నీలగిరి వార్త, :**




కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నీటి వనరుల అభివృద్ధి మరియు సంరక్షణకు చేపట్టిన చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. మండల తహసీల్దార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి పారుదల సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా తల్ల్యూరు సహా మొత్తం 17 గ్రామాల్లో జలవనరుల సంఘాలు ఏర్పాటు చేసి, బావులు మరియు చెరువుల అభివృద్ధి పనులు చేపట్టారు. మొత్తం 4,719 బావులు, 121 చెరువులు కలిపి 4,840 అభివృద్ధి పనులను లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే 4,740 పనులు పూర్తయ్యాయి.మిగిలిన 100 చెరువులు మరియు కొండ ప్రాంతాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, అన్ని గ్రామాల్లో నీటి లభ్యతను మెరుగుపరచాలని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో భూగర్భ జలాల మట్టం పెరిగి, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.



# వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటో తు. హుస్సేన్ నాయక్

**వరంగల్ నీలగిరి వార్త, :జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21.**

వరంగల్ ఉమ్మడి జిల్లాలో పలు కార్యక్రమాలకు హాజరైనజాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్. వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట.రవికుమార్.కు చెందిన సత్యం కంప్యూటర్స్ నూతన కార్యాలయాప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హంటర్ రోడ్డులో గల అలకానంద ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ.వన్నాల.శ్రీరాములు సతీమణి వన్నాలవిజయ సంవత్సరికం కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. హనుమకొండ జిల్లాహసన్ పర్తి సాయిని గార్డెన్ యందు డి.ఎస్.పి సదయ్య. కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ఎన్ సి ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి . రామచందర్. మాజీ ఎమ్మెల్యేఎం .ధర్మారావు. ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపిమాజీ అధ్యక్షుడు. ఎడ్ల అశోక్ రెడ్డి. బిజెపి.వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు





## రంజాన్ కు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

**- తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

**తాండూరు, పిబ్రవరి 21 నీలగిరి వార్త**

రంజాన్ కు పక్కాగా ఏర్పాట్లు చేయాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు, ముస్లిం మతపెద్దలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రంజాన్ పర్వదినాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ముస్లింలు ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. మసీదులు, ఈద్గాల వద్ద పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాంతిభద్రతలను నిశితంగా పరిశీలించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ నాయకులు

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

కూకట్ పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి ముస్లిమ్ మైనరీటీ సెల్ నాయకులు , సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసం వద్ద ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి భుజం కి దట్టి కట్టారు. నిత్యం ప్రజలతో మమేకం అయి ప్రజా సేవకుడుగా ప్రజల హృదయాలయని గెలుచుకున్న ప్రజా నాయకుడు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి ధన్యవాదములు తెలియజేశారు.



## శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 296 డివిజన్ లోశ్రీ దసాఆంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ దసాఆంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజ్ యాదవ్, ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దుండిగల్ పురపాలక మాజీ చైర్మన్ శంభిపూర్ కృష్ణవేణి కృష్ణ, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, పల్పనూరి మౌనిక విష్ణు వర్ధన్, నాచారం మురళి యాదవ్, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,ఫిబ్రవరి21 నీలగిరి వార్త**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2026 సంవత్సరానికిగానూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్‌టేబుల్‌ను విడుదల చేసింది. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఇప్పుడు పూర్తి షెడ్యూల్‌ను చూసుకోవాలని సూచించింది. షెడ్యూల్‌ను పూర్తిగా తేదీల వారీగా పరిశీలించుకోవాలని పేర్కొన్నది. తాజా టైమ్‌టేబుల్ ప్రకారం.. పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. ఉదయం ఫిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాగనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28 నుంచి మే 5వ తేదీ వరకు ఇంటర్నల్స్, ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

# పేదల ఇండ్ల పట్టాలతో ధనికుల అక్రమ నిర్మాణాలు







**- ప్రభుత్వ భూమిగా సూచించే బోర్డులు మాయం...**

**- నిద్ర మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు**

**- భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో పోరు కు సై**

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

బాచుపల్లి మండలం పరిధిలోని వివిధ ప్రభుత్వ సర్వే నెంబర్లలో పేదల పేరు చెప్పి ఇంకొంతమంది పేదలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చాము భవనాలు సీజ్ చేశామని చెప్తున్నా అనేక కాలనీలలో అక్రమ కట్టడాలు యధావిధిగా పనులు సాగిస్తూ దర్జాగా బిల్డింగ్ నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు అప్పుడప్పుడు తూతూ మంత్రంగా బిల్డింగులు సీజ్ చేసామని చెప్తున్నప్పటికీ సదర్ బిల్డర్స్ మాత్రం రాజకీయ నాయకుల సహాయ సహకారాలతో దర్జాగా బిల్డింగ్ పూర్తి చేసి వినియోగదారులకు అమ్ముతున్నారు బాచుపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ సర్వే నెంబర్ ,82,83,334, 343,344,346,191,348,186,233/26,290.293,319 ప్రభుత్వ భూముల ఆక్రమణ, ఆక్రమించిన ప్రభుత్వ భూములలో చిన్న చిన్న ప్లాట్లుగా చేసుకుని అమ్ముకోవడం కాకుండా ఈ ప్లాట్లని జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నామని మేము ఎప్పటినుండో ఈ స్థలంలో ఉంటున్నామని ప్రభుత్వ భూములకి కోర్టు నుండి ఉత్తర్వులు పొందడం బాచుపల్లి మండల పరిధిలో సర్వసాధారణమైపోయింది ఇందులో తన మన అనే భేదం లేకుండా వివిధ రాజకీయ పార్టీ నాయకులు అధికారులు, సమాజంలో వివిధ వృత్తుల్లో పని చేసే వారందరూ కూడా కబ్జాల లో పాలు పాలుపంచుకోవడం తిరిగి ఆ ఫ్లాట్ ని లక్షల్లో అమాయక ప్రజలకు అమ్ముకోవడం జరుగుతుంది. ఇక్కడున్న అధికారులకు కూడా ప్రభుత్వ భూములు ఏమైపోయినా ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు వెలిసిన మాకేంటి మాకు వచ్చేది మాకు వస్తే సరిపోతుంది కదా అని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.గతంలో ప్రభుత్వ అధికారులు ప్రకటించిన పార్క్ స్థలమైన మార్కెట్ యార్డ్ స్థలంలో కబ్జా చేస్తున్న ప్రభుత్వ చెరువులు, నాళాల ఆక్రమణ, పార్కుల ముందు స్థలాల ఆక్రమణ గురించి అక్రమ అనుమతులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా బుట్టదాకలవుతుంది తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదు చర్యలు తీసుకోకపోవడం వెనక కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష పరీక్ష సహకారం ఉంటుందని బాచుపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూములలోని అన్ని సర్వే నెంబర్లకు సంబంధించి పేదల కోసం ప్రభుత్వం కల్పించిన 58, 59 జిఓ కింద ఎవరైతే రెగ్యులరైజ్ చేసుకున్నారో అర్హులైన పేదవారికి సంబంధించిన వాటిని ఉంచి మిగతా కట్టడాలను వెంటనే కూల్చివేయాలని తప్పుడు ధృవపత్రాలతో పొజిషన్లో ఉన్న వారిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని లేదంటే రాబోయే రోజుల్లో జీవో కాపీలను ముందు పెట్టుకొని ప్రతి సర్వే నెంబర్లు డోర్ టు డోర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ నిర్వహిస్తామని భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటుందని పేదల పేరు చెప్పి ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న వారి



భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్

పైన కేసులను పెట్టినప్పుడే ప్రభుత్వ భూములు ప్రజా అవసరానికి వినియోగించబడతాయని సర్వే నెంబర్ 82 లో గత ఎమ్మార్వో సరిత గారు ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారని కానీ ఇప్పుడు ఆ బోర్డు ఎటు పోయిందో ఎవరికి తెలియదని ఇలా ప్రతి సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములను గతంలో చెప్పిన అధికారులు ఇప్పుడు ప్రైవేటు భూములుగా ఎలా మారుతున్నాయో ప్రజలకు తెలియజేయాలని భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.

# ప్రపంచ వ్యాప్తంగా స్నేహితుల కొరత

**- మంచి స్నేహితులు లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి వారు**


**- ఫేస్ బుక్ వాట్సాప్ స్నేహాలు చొప్పదండూ ముచ్చటే!.**

**- బార్ & రెస్టారెంట్ స్నేహాలు మత్తు ఉన్నంత వరకే!.**

**నీలగిరి వార్త ఫిబ్రవరి 21**

**వనపర్తి జిల్లా ప్రతినిధి**

పెద్దిగారి రంజిత్ కుమార్ ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు స్నేహితుల కొరత ఏర్పడింది.1960 ప్రాంతంలో ఒక్కక్కరికి 100 మంది స్నేహితులు ఉండే వారట. 1990 లలో ఒక్కొక్కరికి 50 మంది స్నేహితులు ఉండేవారట2020 నాటికి 10 మంది ఉన్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఒక్కరు ఉండటం కూడా గగనమే.దేశంలో 12% జనాభాకు స్నేహితులు లేరని ఒక సర్వేలో తేలింది.స్నేహితులతో ముఖాముఖి గడిపే సమయం గతంలో 1 గంట ఉంటే ప్రస్తుతం 35 నిమిషాలకి పడిపోయింది. మంచి స్నేహితులు లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి వారు,స్నేహితులు లేనివారు రోజుకు 20 సిగరెట్లు తాగినంత స్ట్రెస్ అనుభవిస్తారట. మంచి స్నేహితులు ఉన్నవారిలో గుండె వ్యాధులు తక్కువని పరిశోధనలు తెలుపుతున్నాయి.స్నేహితులు తోడుగా ఉన్నవారు ఆహ్లాదంగా ఉంటారు,వ్యాయామం, క్రీడలు,ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు.వారి సాంగత్యంలో మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.కానీ స్నేహితులు ఊరికినే ఏర్పడరు.స్నేహానికి సమయం పెద్ద పెట్టుబడి కనీస పరిచయం ఏర్పడాలంటే 40 గంటలు కలసి గడపాలి,ఒక మాదిరి స్నేహం ఏర్పడాలంటే ఇంకో 90 గంటలు,గట్టి స్నేహం ఏర్పడాలంటే ఇంకో 40 గంటలు కావాలట.మన దగ్గర ఇంత సమయం ఉందా ఇప్పుడు ఒకసారి మంచి స్నేహం



ఏర్పడ్డాక దానిని నిలుపుకోవాలంటే రోజూ కొంత సమయం కేటాయించాలి.ఇక మనం పని చేసే ప్రాంతంలో మనం స్నేహం అనుకునేది చాలా వరకు ఉపరి తల ముచ్చటే ఇక ఫేస్ బుక్ వాట్సాప్ స్నేహాలు చొప్పదండూ ముచ్చటే. బార్ & రెస్టారెంట్ స్నేహాలు మత్తు ఉన్నంత వరకే మొత్తం మీద స్నేహానుబంధాలు తగ్గిపోతున్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ,సమయం లేదు మిత్రమా! అనేదే అతి పెద్ద కారణం.మన ఆరోగ్యం చెడిపోవాలంటే దురాలవాట్లు ఉంటేనే చెడిపోతుంది అని కాదు మంచి స్నేహితులు లేకపోయినా మన ఆరోగ్యం చెడిపోవడానికి పెద్ద కారణమే! సమయాన్ని కేటాయించండి.మంచి స్నేహాలను పెంపొందించుకొండి.

# ఘనంగా బిజెపి నేత పార్నంది నాగులు జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు , మహాత్మా గాంధీ జాతీయ అవార్డు గ్రహీత బిజెపి పార్టీ నాయకులు పి. నాగులు జన్మదిన వేడుకలు మియాపూర్ న్యూ కాలనీ లోనీ ఆయన నివాసంలో పుర ప్రముఖులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వారిని కలిసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఎ. లక్ష్మణ్ ,మాణిక్ రావు రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ రాచమల్ల నాగేష్ గౌడ్, కాంగ్రెస్ నేత మోహన్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులుకిరణ్ యాదవ్, బిజేపీ నేతలు మహేష్ యాదవ్, పట్టాభిరామ్, గుండె గణేష్ ముదిరాజ్, అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రామ ప్రభు లు ఈ కార్యక్రమంలో భాగంగా పి. నాగులు కు పూలగుచ్చాలు అందించి, శాలువాలతో సన్మానించారు. అలాగే బిజెపి యువజన విభాగం సభ్యులు భారీ పూదీనామాల తో వారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సన్మానించిన యువ నాయకులు శివ, జ్ఞాని, మొహంతి, కిట్టు అన్న, అఖిల్, సత్తి, నవీన్ , జొంటి, భరత్, లకణ్ కుమార్, రాకేష్ కుమార్, చోటా రామ్ బావారి శ్రీ రాముని ప్రతిమను బహుకరించారు. ఈ శుభ సందర్భం ను పురస్కరించుకొని పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ, టి ఆర్ పి ఎస్ జాయింట్ సెక్రటరీ వై. వెంకట రమణ ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.దివ్యాంగులకు దుస్తుల పంపిణీ అర్హులైన దివ్యాంగులకు దుస్తుల ను అందజేశారు.అన్నదానం పేద ప్రజల ఆకలి తీర్చడానికి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

## ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకటస్వామి, లీగల్ సేల్ జాతీయ కన్వీనర్ అక్బర్ గార్ల సూచనల మేరకు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 287 వ జయంతి సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ (చీూఖ×) ఆధ్వర్యంలో శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామావత్ సేవ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని లంబాడీ, గిరిజన బిడ్డలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుసుడయ్యారు అని అన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు




ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పసుపులేటి శివ, గుండాల రాజేష్ యాదవ్, విద్యార్థులు, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ప్రమాణాలు పాటించని బృందావన్ రసాయన కంపెనీపై చర్య తీసుకోవాలి

**- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడివెంకటట్ రెడ్డి డిమాండ్**

**(నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొల్పబడినటువంటి కంపెనీలలో భద్రత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, బృందావన్ రసాయన కంపెనీలపై కంపెనీ కంట్రోల్ బోర్డు తక్షణమే ఇన్స్పెక్షన్ చేసిచర్యలు తీసుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడివెంకటట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోల్లేపల్లి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, లు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూప్రమాద ఘటనలో చౌటుప్పల్ మండలం బృందావన్ కంపెనీ పేలుళ్లలో ఎవరు చనిపోలేదని యాజమాన్యం చెప్తున్నదని కానీ ఘటన స్థలంలో పెద్ద పెద్ద శిథిలాలు ఇండ్లకు కంపెనీకి పగుళ్లు ఉన్నాయని, డ్యూటీలో ఉన్న కార్మికులు ప్రమాదానికి గురైన కార్మికుల సమాచారాన్ని బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు. కొంత మందికి గాయాలు అయినట్టు తెలుస్తున్నదని వారి వివరాలను సైతం బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు.

సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటన మరవక ముందే రాష్ట్రంలో ఈ లాంటి ఘటనలు పునరావృతం జరుగుతున్న ప్రభుత్వం ,అధికారులు పరిశ్రమలో తనికులు నిర్వహించడం లేదని విమర్శించారు. ఘటన జరిగక ముందే కార్మిక శాఖ అధికారులు , ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనికులు నిర్వహించి ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని అధికారుల అలసత్వం వహిస్తున్నారని ,ప్రమాదం బాధ్యత మర్చిందని విమర్శించారు. ప్రమాద ఘటన నుండి కోలుకొని పరిశ్రమ నడిచే వరకు పరిశ్రమలో పనిచేస్తున్న 200 మంది కార్మికులకు వేతనం యాజమాన్యమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ చుట్టుపక్కల గ్రామాలైన అంతమ్మ గూడెం ,ధర్మోజీగూడెం గ్రామాలలో ప్రమాద శబ్దానికి ప్రజలు బయటికి పరుగులు తీశారని ,ఇళ్ళలో పగుళ్లు వచ్చాయని వీటన్నిటికి బాధ్యత యాజమాన్యం వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని బృందావన్ రసాయన పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ ప్రాంతంలో 20 వేలకు పైగా వలస కార్మికులు ఉన్నారని ప్రభుత్వం సర్వే చేసి కార్మికులకు భరోసా ఇవ్వాలని ,పరిశ్రమలలో పనిచేసే కార్మికుల సమాచారం బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు.




# చెత్తను తొలగిస్తా!

**- ఐదవ వార్డ్ కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

చెత్తను తొలగిస్తా! పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తా! అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తూ బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దంటూ సూచిస్తూనే వార్డును కలిగా తిరిగారు. ఐదో వార్డ్ కౌన్సిలర్ నేనావత్ శ్రీ కన్య సేవ్య నాయక్. శనివారం వార్డులో ఆమె పర్యటించి ప్రధానమైన సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జరుపుల జాగృతి ఇంటి వద్ద బహిరంగ ప్రదేశాలలో ఉన్న చెత్తను తొలగించడానికి చర్యలు చేపడతానని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను వార్డులో ఏర్పాటు చేస్తానని చెత్త బండి పారిశుద్ధ్య కార్మికులు రోజు వచ్చే విధంగా చర్యలు చేపడతానని తెలిపారు. ఈ ఆమె వెంట వార్డు ప్రజలు కూకుడాల వెంకటయ్య, కర్నాటి సూరి ,జరుపుల జాగృతి, సుధాకర్, వజ్ర కుమార్, నామ దామోదర్, తదితరులు ఉన్నారు.



## ఎస్పీ అక్షాంష్ యాదవ్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

**(నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్ ను భువనగిరి నూతన మున్సిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవి కుమార్ శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. మున్సిపాలిటీ తమ వంతు సహకారాన్ని అందించాలని చైర్మన్ కోరారు. ఎస్పీ మాట్లాడుతూ నూతన చైర్మన్కు శుభాకాంక్షలు తెలిపి పట్టణాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని డిపార్ట్మెంట్ నుండి ఎలాంటి సమస్య అయినా పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా తండాలు మొదలుకొని గ్రామాలు పట్టణాల వరకు లయన్స్ సేవలు కొనసాగిస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. డిండి మండలంలోని దాసరి నెమలిపురం గ్రామంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 125 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించగా 8 మందికి శాస్త్ర చికిత్సలు చేయాల్సిందిగా గుర్తించారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు, ఆప్తమాలిస్తూ హరి, దేవాలయ కమిటీ సభ్యులు గంగిడి కొండల్ రెడ్డి, సర్పంచ్ ఉప సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

**- లయన్ మాండం నారాయణ సింగ్ ఆర్థిక సహాయంతో**

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ సేవ సేవలను సద్వినియోగం చేసుకుంటూ 10వ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఉపాధ్యాయుడు లయన్ మాండం నారాయణ సింగ్ ఆర్థిక సహాయంతో పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినిలకు 48 పరీక్ష ప్యాడ్ లను అందించి ప్లాస్టిక్ నిర్మూలన ,పర్యావరణ పరిరక్షణ , పరీక్షలు అంటే భయాన్ని వీడాలని, చిన్నపిల్లలకు క్యాన్సర్ నివారణ కోసం తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలపై ఆయన అవగాహన చేశారు. ఉపాధ్యాయులు లయన్ మాండం నారాయణ సింగ్ మాట్లాడుతూ పాఠశాల లో గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినారని వారిని ప్రోత్సహించడం కోసం తాను పరీక్ష సామాగ్రిని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి లయన్ వనం శ్రీనివాసులు , ప్రధానోపాధ్యాయులు చిన్నియ నాయక్ , ఉపాధ్యాయులు కర్నాటి వాసుదేవ్, ముడి అంజయ్య, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన చైర్పర్సన్ కౌన్సిలర్లను సన్మానించిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ నూతన మున్సిపల్ చైర్పర్సన్ కౌన్సిలర్లను హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ శనివారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మాట్లాడుతూ 20వ, వార్డు కౌన్సిలర్ చైర్పర్సన్ గా పున్న శైలజ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారని ఏడవ వార్డు కౌన్సిలర్ గా హనుమంతు సాయి చంద్ర గౌడ్ అత్యధిక మెజారిటీతో గెలుపొందారని ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ గా అజయ్ ప్రజల ఆశీర్వాదం పొందారని 9వ వార్డు కౌన్సిలర్ గా ముత్యాల చంద్రకళ ను ఆశీర్వదించాలని తెలిపారు. వివిధ వార్డుల్లో యువకులకు ప్రజలు పట్టం కట్టారని 20 వార్డు వార్డుల కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి పశువుల సంతలో మౌలిక వసతులు ప్రారంభించిన సర్పంచ్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి పశువుల సంతలో రైతులకు మరియు పశువులకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసునూరి యుగేంధర్ రెడ్డి గారు మాట్లాడుతూ వ్యవసాయం, పశుపోషణ, విషయంలో పశువులను కొనుగోలు అమ్మకం పక్రియలో కొండమల్లేపల్లి పశువుల సంత అతి ప్రధానమైనది అని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రైతులకు, పశువులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో సర్పంచ్ సూచన మేరకు సంత కాంట్రాక్టర్ వెంటనే స్పందించి ఏర్పాట్లు చేసినందుకు సంత కాంట్రాక్టర్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంత కాంట్రాక్టర్ దూదిమెట్ల శ్రీను, పంచాయతీ సెక్రెటరీ డాకు నాయక్, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు మెంబర్స్, తదితరులు పాల్గొనడం జరిగింది.




## వాసవి వనితా క్లబ్ ల సేవలు అభినందనీయమైనవి

**- మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వాసవి వనితా క్లబ్బులు సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటాయని, వారి సేవలు అభినందనీయమైనవని సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం విద్యానగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు లక్కవరపు పద్మజ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు, ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంపొందించడానికి మహిళా సంఘాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ చైర్మన్ లక్కవరపు పద్మజ, కార్యదర్శి కక్కిరేణి అనిత, కోశాధికారి బెలిదె లక్ష్మి, ఆర్సి జూలకంటి నాగరాజు, ఆర్ఎస్ కలకోట అనిత, ఐపీసీలు రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అన్నమయ్య భజనమండలి బృందానికి ప్రధమ బహుమతి

**నీలగిరి వార్త గరిడేపల్లి**

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో శ్రీ అరవింద మాత ధ్యాన మందిరం 54వ వార్షికోత్సవం నీ పురస్కరించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి భజన పోటీలు శుక్రవారం ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలో 26 బృందాలు పాల్గొనడం జరిగింది ప్రధమ బహుమతి విజేతలుగా హుజూర్ నగర్ శ్రీ అన్నమయ్య భజన మండలి బృందం కైవసం చేసుకున్నది దాత కర్ణం భద్రయ్య మర్రిగూడెం సర్పంచ్ గారు చేతులమీదుగా పదివేల రూపాయల నగదు పారితోషికమును అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి దంపతులు ప్రధాన గాయకులు చప్పిడి బిక్షం కన్వీనర్ ఆకుల రాము రజని అందుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీమతి వెన్న పద్మ దామెర అనంతలక్ష్మి ఉప్పల బద్రీనాథ్ సత్యనారాయణ చారి సుబ్బమ్మ ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎడ్యుకేషన్ ఫేయిర్ ప్రదర్శన

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

.పట్టణం లోని గ్రీన్‌ఉడ్ పాఠశాల యందు ఎడ్యుకేషన్ ఫేయిర్ నిర్వహించడం జరిగింది ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన హుజూర్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, విధ్యార్థులు అనేక రకాల సైన్స్ మరియు విజ్ఞాన సంబంధిత పరికరాలతో ఏర్పాటు చేసిన మోడల్స్ పలువురిని ఆకర్షించాయి, దీనిద్వారా విధ్యార్థుల్లో విజ్ఞానపరిజ్ఞానం అభివృద్ధి జరుగుతుంది అని, విజ్ఞాన్ని వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లో గ్రీన్‌ఉడ్ పాఠశాల ముందు ఉంటుంది అని పాఠశాల ఛైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి పేర్కున్నారు. ఈ కార్య క్రమంలో హుజూర్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ , వైస్ ఛైర్మన్ తన్నీరు మల్లికార్జున్ హుజూర్నగర్ 25వ వార్డ్ కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శ్రీ కోతి సంపత్ రెడ్డి , 3వ వార్డ్ కౌన్సిలర్ సులువ నాగ లక్ష్మి చంద్ర శేకర్, 4వ వార్డ్ కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మ , 5వ వార్డ్ కౌన్సిలర్ యరగాని సుష్మా మురలి , 19వ వార్డ్ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ , పాఠశాల ఛైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి, డైరెక్టర్ తుమ్మ సరిత, ప్రిన్సిపల్ రాజా రెడ్డి, గ్రీన్‌ఉడ్ డే క్యాంపస్ ప్రిన్సిపల్ కృష్ణా రావు, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధికి కృషి

- ఆకుపాములగ్రామసర్పంచ్ విలాసకవి వసుంధర రమేష్ రాజు

-సంఘ బంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ వసుంధర రమేష్ రా

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 21:**

మునగాల:తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తోందని సర్పంచ్ వసుంధర రమేష్ రాజు అన్నారు, శుక్రవారం మండలపరిధిలోనిఆకుపాముల గ్రామంలో మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం ద్వారా పది లక్షల రూపాయలు మంజూరైన సంఘ బంధం భవన నిర్మాణానికి మార్కింగ్ చేసి,శంకుస్థాపన నిర్వహించి మాట్లాడారు, మహిళలు స్వతహాగా ఎదగడం కోసం పొదుపు సంఘాల ఏర్పాటు చేసిన ప్రభుత్వం వారి కుటుంబ పోషణను వారే నిర్వహించుకునేలా చేయూతనం దిస్తుం డగా అదేవిదంగా మహిళలకు సంఘ బంధాల నిర్వహణకు భవనాలు ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయం అన్నారు ఈ భవనాల్లో ప్రతి నెల మహిళలు పొదుపు సంఘాల సమావేశాలు నిర్వహించు కోవ డానికి అనుకూలంగా ఉంటుందని తెలి పారు ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపె ట్టిందని అందులో భాగంగా ఈ భవనాల నిర్మాణం కూడా చేపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశగాని నాగేశ్వరరావు,పంచాయతి రాజ్ ఏ.ఈ.



వసంత,సొసైటీ ఛైర్మన్ వల్లపురెడ్డి రాంరెడ్డి, మాజీసర్పంచ్ కేశగానివెంకటేశ్వర్లు, రామా ంజనేయులు,వార్డుసభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కమిటీరద్దు

## - జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ

- ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లాకన్వీనర్ గా ఏపూరి రాజు మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 21**

మునగాల:స్థానిక కోదాడ పట్టణం గాంధీనగర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది, ఈసం దర్భంగా జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ,మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం గత మూడు నెలలుగా గాంధీనగర్ కు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ పై రాజేష్ కుటుం బానికి న్యాయం జరగాలని ఉద్యమం చేస్తుంటే సూర్యాపేట ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింత వినయ్ బాబు,మరియు జిల్లా కమిటీఉద్యమ కార్యచరణలో నిర్లక్ష్యం వహిస్తున్నకారణంగా జిల్లాకమిటీని రద్దుపరచడం జరిగింది.ఆత్మగౌరవ అస్తిత్వ పోరాటాల యోధుడు సామాజిక పరివర్త కులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కన్వీనర్ గా ఏపూరి రాజు మాదిగ ను నియమించడం జరిగింది. సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎం.ఎస్.పి.రాష్ట్ర సీనియర్ నాయకులు కొండపల్లి ఆంజనేయులు,



మాదిగ యలమర్తి రాము మాదిగ, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుం బరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు , ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు ములుగూరి సైదులు, ఎంఎస్పి అనంతగిరి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నపంగు శ్రీకాంత్,మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ క్యూ ఆప్టికల్స్ ఐ కేర్ సెంటర్ ప్రారంభం

- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

- ఉచితంగా కంటి పరీక్షలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఐ క్యూ ఆప్టికల్స్ ఐ కేర్ సెంటర్ ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో నిర్వాహకులు ఏలే శ్రీదేవి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐ క్యు ఆప్టికల్స్ ఐ కేర్ సెంటర్ ను ఆమె శనివారం ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గత 25 సంవత్సరాలుగా శ్రీ సాయి ఆప్టికల్స్ ను ని ఆదరించిన వినియోగదారులకు కృతజ్ఞతలని, కంటి వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ఐ క్యూ ఆప్టికల్ ఐ కేర్ సెంటర్ ని కూడా వినియోగదారులు ఆదరించాలని ఆకాంక్షించారు. తమ వద్ద కూలింగ్ గ్లాసెస్ తోపాటు అన్ని రకాల ఆప్టికల్స్ సరసమైన ధరలకు లభిస్తాయని అదేవిధంగా అన్ని రకాల ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో 44వ వార్డ్ కౌన్సిలర్ గునుగంటి హేమ, 16వ వార్డ్ కౌన్సిలర్ జహీర్, రాచకొండ శ్రీనివాస్ , ఏలే ప్రశస్థి తదితరులు పాల్గొన్నారు.





# కౌన్సిలర్ ఎలమందల నర్సయ్యకు ఘన సన్మానం

-17వ వార్డు అభివృద్ధికి కృషి చేయాలి.

- మిత్రమండలి సభ్యులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 21**

మునగాల:కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు నుండి కౌన్సిలర్‌గా విజయం సాధించిన ఎలమందల నర్సయ్యను మిత్రమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు మాట్లాడుతూ నర్సయ్య లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. భవిష్యత్తులో వార్డు అభివృద్ధికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు పైడిమర్రి సత్తిబాబు, మందడి రంగారెడ్డి, పోటు రంగారావు,కందిబండ సత్యనారాయణ,ముత్తినేని సైదయ్య, తాళ్లూరి నరసింహారావు, పాశం నాగిరెడ్డి, కోదాటి నరసింహారావు,నెల్లూరు వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, బాల్ రెడ్డి, రాంబాబు, రవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతా

- మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దడం కోసం తాను పనిచేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆమె వార్డులో పారిశుద్ధ కార్మికులు శానిటరీ ఇన్స్పెక్టర్ తో కలిసి వార్డును పర్యటించి డాక్టర్ మల్లారెడ్డి ఇంటి ఎదురుగా ఉన్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ సర్వతో ముఖాభివృద్ధి కోసం అన్ని వార్డులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.




# కోదాడ పట్టణంలో బజాజ్ ఫైనాన్స్ కార్యాలయంలో రికవరీ మేనేజర్ గోల్ మాల్

- బాధితుల నుండి డబ్బులు తీసుకొని రిసిప్ట్ ఇవ్వకుండా పరరైనా గంగిశెట్టి వెంకటేష్...- పదుల సంఖ్యలో బాధితులు...

- లక్షల రూపాయలతో పరరైనా గంగిశేటి వెంకటేష్...

- బజాబ్ ఫైనాన్స్ వద్ద బాధితులు ఆందోళన...

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 21**


మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన కాసాని శ్రీను, లోన్ డబ్బులను ఫోన్ పే నుండి రెండు లక్ష రూపాయలు కొట్టించుకొని ఉడాయించిన మేనేజర్...మీడియా ద్వారా మాకున్యాయంచేయాలనీ బాధితుల ఆవేదన,ఈసందర్భంగా లబ్ధిదారుడు కాసాని శ్రీను మాట్లాడుతూ, బజాజ్ ఫైనాన్స్ లో నేను తీసుకున్నలోన్ అమౌంట్ను తిరిగి కట్టిన డబ్బుకు రిసిప్లి ఇవ్వకుండా,కనీసం సమాధానం కూడా ఇవ్వకుండా,మమ్ములను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకుండా, ఉన్నారని లబ్ధిదారులు కాసాని శ్రీను ఆవేదన వ్యక్తంచేశారు,ఇప్పటికైనా బజాజ్ ఫైనాన్స్ కార్యాలయం వారు రికవరీ మేనేజర్ గంగిశెట్టి వెంకటేష్ పై తక్షణమే చర్యలు తీసుకొని,తగినన్యాయం నాకు చేయాలని మీడియాముందు సంబంధిత బాధితుడు శ్రీను తన ఆవేదనను చెప్పుకున్నారు.




# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి 21:**

మునగాల:33/11 కె.వి. నేలమర్రి సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు కారణంగా నేడు నేలమర్రి సబ్ స్టేషన్ పరిధిలోఉన్న అన్ని ఫీడర్లకు అనగా నేలమర్రి మాధవరం వెంకట్రాంపురం, మోరసకుంట తండా, పీడర్ కింద ఉన్న గ్రామాలకు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వికాస్ శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు.



# ఘనంగా కిడ్జ్ ప్లే స్కూల్ 4వ వార్షికోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల కిడ్జ్ ప్లే స్కూల్ నాలుగవ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ షఫీఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, నాయకులు గండూరి కృపాకర్, ఫారుక్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. చిన్నారులను వారికి ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ గుండా ఉజ్వల్ మాట్లాడుతూ ప్రత్యేకంగా చిన్నారుల కోసం తమ పాఠశాలలో ప్లే వే మెథడ్ లో బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రత్యేక వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ ప్రదీప్, స్కూల్ ప్రిన్సిపాల్ నిత్య, ఇన్చార్జ్ స్వప్న, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవం లో పాల్గొన్న మంత్రి.
- బంజారా మహిళ తో కలిసి నృత్యం చేసిన మంత్రి.
- బంజారాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకారం అందిస్తా.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ కొని యాడారు.సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ పరిధి 19 వ డివిజన్ కాశీబుగ్గ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేసి సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డి టి డి ఓ నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని ఆయనను జగదాంబ మాత అంశంగా బంజారాలు భావిస్తారని తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశారని ఆయన చేసిన సామాజిక సేవలు సంస్కరణలు అనేకం అని సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువే కాదని బంజారాల జాతిని చైతన్యం చేసిన గొప్ప మహనీయుడని ఆ కాలంలో ఉన్న మూఢనమ్మకాలను జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారని జీవ హింస మహా పాపం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానం ధూమపానం మనిషి తో పాటు గా కుటుంబాలను నాశనం చేస్తాయని వాటిని విడనాడాలని సేవాలాల్ సూచించారని వందల సంవత్సరాల క్రితమే మహిళలకు సమాన గౌరవం ఇవ్వాలని వారిని గౌరవించాలని ప్రబోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని ఆయుర్వేదం పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రకృతి వైద్యం తో అనేక మందిని రోగాల నుండి విముక్తి కలిగించారని అన్నారు.మహిళలు, పీడిత వర్గాల సమానత్వం కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి భావితరాలకు స్పూర్తిదాయకం ఆచరణీయమని, బంజారా బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారి అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు.సత్యం, అహింస, మానవత్వం, సమానత్వానికి ఉన్నతమైన నైతిక విలువల సందేశాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజంలో నూతన చైతన్యాన్ని నింపారని, ఆయన స్పూర్తిదాయకమైన జీవితం దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు చూపిన శాంతి మార్గాన్ని, ఆయన బోధించిన జీవన



విలువలను మనసారా స్మరించుకుందామని మాంత్రి పిలుపునిచ్చారు.నగరం లో బంజారాల కోసం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఇందుకోసం జిల్లా కలెక్టర్, మేయర్ లతో చర్చించి ఏర్పాటు కు సహకరిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ క్రమం లో అక్కడే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని, బంజారాలకు గిరిజనులకు రెండు పడకల గదుల ఇళ్ళను అందజేయడానికి బంజారా ప్రతినిధులు రాతపూర్వకం గా వినతి పత్రం అందజేస్తే పరిశీలిస్తామని, గతం ల ఖమ్మం రోడ్డు ప్రాతం లో దొంగిలించబడ్డ విగ్రహం కు సంబంధించి అట్టి చర్యకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని ఏ సి పి ను ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భం గా మంత్రి తెలిపారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికం గా నిర్వహించడం అభినందనీయం అని,సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం సేవలు అందించారు సంపద కంటే సంస్కారం ముఖ్యమని అధికారం కంటే ఆదర్శం ప్రధానమని సూచించారని మేయర్ అన్నారు.ఈ సందర్భం గా బంజారా ప్రతినిధులు మంత్రి, మేయర్ అధికారులు కార్పొరేటర్ లు మీడియా ప్రతినిధులను బంజారాల సంప్రదాయ తలపాగాలను ధరింపజేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు పోశాల పద్మ ఓని స్వర్ణలత భాస్కర్ వస్కుల బాబు బాల్నే సురేష్ చింతాకుల అనిల్ కుమార్ ఆర్ డి ఓ సుమ ఏ సి పి శుభం ట్రైనీ ఐ పి ఎస్ మనీషా బంజారా ప్రతినిధులు మోతీ నాయక్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గాంధీ స్వర్గీయ భూపతి కృష్ణమూర్తికి ఘన నివాళులు

- ఉచిత నేత్ర వైద్య శిబిరం, పండ్ల పంపిణీ

వరంగల్ సిటీ, నీలగిరి వార్త.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమనేత, "తెలంగాణ గాంధీ" స్వర్గీయ భూపతి కృష్ణమూర్తి శతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా శనివారం వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో వారి భారీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉదయం వరంగల్ కృష్ణా కాలనీలోని కోదండరామ నిలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో భూపతి కృష్ణమూర్తి చేసిన సేవలను కొనియాడుతూ వారితో ఉన్న అనుబంధాన్ని పలువురు అభిమానులు నెమరు వేసుకున్నారు. అనంతరం వాసవిక్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో అగర్వాల్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో 100 మందికి ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పేదలకు బాటసారులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్, జడ్.సి అనంతుల కుమారస్వామి, సెక్రెటరీ



చెల్పూరు హేముచందర్, కోశాధికారి కల్వ రాజ్ కుమార్, సభ్యులు చిట్టిమల్ల అరుణ్, శ్రీరాం శివాజీ, భూపతి పూర్ణ, త్రోవగుంట వెంకటరమణ, ఏకాంబరం, కిరణ్, ప్రవీణ్, నాగవేణి, అక్షయ, రాధిక, అపర్ణ, శిరీష, బ్రిజ్ గోపాల్, జగదీష్, పి.సత్యం, వాసుదేవ్, రవికుమార్, మధుకర్, అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది ఎన్.లక్ష్మీ నారాయణ, శైలజ, జి.ప్రవీణ్, టి.హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 40వ డివిజన్లో కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని

- మేయర్, కమిషనర్ సీఎంహెచ్ఓ, ఎం సి హెచ్ ఓ దృష్టికి తీసుకువెళ్లిన.
- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

డివిజన్లో కోతుల బెడద వలన ప్రజలు విద్యార్థులు ఒంటరిగా బయటికి రాలేక పోతున్నారని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు కరీమాబాద్ వాటర్ ట్యాంక్ ప్రక్కన తన సొంత ఇంటిలో నివసిస్తున్న బిల్లా పుష్పపై కోతులు దాడి చేయడానికి ప్రయత్నించగా ఆమె ఇంట్లోకి వెళ్ళు క్రమంలో జారీ కింద పడగా మోకాలు చిప్ప పగిలి ఆసుపత్రిలో వైద్యం పొందిన పుష్పను కార్పొరేటర్ మరుపల్ల రవి పరామర్శించి కోతుల దాడుల వివరాలను ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి ఈ సంఘటనలు వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బా జ్పాయ్ సీఎంహెచ్వో ఎంహెచ్ఓ లతోపాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తానని ఆమెకు తెలిపినారు కోతులు గుంపులు గుంపులుగా రోడ్లపైనే ఉండటంవల్ల ప్రజలు రహదారి గుండా వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు రాత్రి వేళలో ఇళ్లపైనే కోతులు నిద్రపోతున్నాయని అన్నారు డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో కోతులు



ఇండ్లలోకి చొరబడి నిత్యవసర వస్తువులను ఆహార పదార్థములను ఎత్తుకు వెళుచున్నాయన్నారు డివిజన్లో కోతుల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున శాశ్వత పరిష్కారం మహానగర పాలక సంస్థ చేయాలన్నారు జవాన్ కృష్ణ ఉన్నారు.





# అన్నప్రసన్న వేడుకల్లో పాల్గొన్న

- శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ :-మల్లెల నరసింహారావు

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21, నీలగిరి వార్త:-

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభిమాని కోంద్రు రత్నం బాబు కృష్ణ ప్రియల కుమారుడు చరణ్ తేజ్ అన్నప్రసన్న కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది,ఈ కార్యక్రమం గురించి రత్నబాబు మాట్లాడుతూ శుభ సందర్భంలో నాకు, నా భార్య కి విశేషమైన ఆదరణ లభించింది, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ మల్లెల నరసింహారావు మరియు వారి దంపతులు మా అన్నప్రాశన కార్యక్రమానికి విచ్చేసీ బట్టలు అందజేసారు, అదేవిధంగా మా తరపున వచ్చిన మా బంధువులకు భోజన వసతి ఎంతో ప్రేమతో ఏర్పాటు చేసినందుకు మా కుటుంబం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము,ఇలాంటి మంచి మనసుతో మాకు అండగా నిలిచిన మల్లెల నరసింహారావు మరియు కుటుంబ సభ్యులకు మా కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.

## సర్పంచ్ ల శిక్షణ తరగతులు, పూర్తి అయినా వారికి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతులు మీదుగా పత్రాలు పంపిణీ

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మంలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్ర భవనంలో నూతన సర్పంచ్ ల శిక్షణ తరగతులు, పూర్తి అయినా వారికి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతులు మీదుగా పత్రాలను అందచేశారు. జిల్లాలోని నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ముదిగొండ, కామేపల్లి మండలంలోని సర్పంచులకు ఐదు రోజులు పాలన వ్యవస్థ గురించి శిక్షణా తరగతులు పూర్తి చేశారు. దీనిలోని భాగంగా నేలకొండపల్లి మండలంలోని రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావుకి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం నేలకొండపల్లి మండలంలోని సర్పంచ్ లు బోయిన వేణు, సైదులు, కట్టేకోల నాగార్జున, లావూరి కోటేశ్వరరావు, ఎల్లయ్య, దండ రంగయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులు పత్రాలను అందచేశారు.



## పేదవాడి ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

- పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం.సంగెం మండలం కొత్తగూడెం గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శుక్రవారం సంగెం మండలం కొత్తగూడెం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

- తెలంగాణ రాష్ట్ర ఆర్టిఏ కమిషనర్ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఉదయం తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.ఐ కమీషనర్ శ్రీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన ఆర్.టి.ఐ కమీషనర్కు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



## జ్వరంతో ఆస్పత్రికి వెళ్లగా శిశువు మరణం

- వైద్యుల నిర్లక్ష్యంపై మండిపడ్డ కుటుంబం

హైదరాబాద్,ఫిబ్రవరి21 నీలగిరి వార్త

నగరంలోని ఓ ఆస్పత్రిలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఆరు నెలల శిశువు చికిత్స పొందుతూ మృతి చెందింది. అయితే సాధారణ జ్వరంతో ఆస్పత్రికి వెళ్లామని.. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ ప్రాణాలు పోయాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. సన్ సిటీకి చెందిన దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు కాగా.. ఇటీవల బాబు జన్మించాడు. ఆరు నెలల వయసున్న బాబుకు స్వల్పంగా జ్వరం రావడంతో తల్లిదండ్రులు సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే జ్వరంతో వెళ్లిన బాబుకు.. వైద్యులు అత్యవసర సమయాల్లో ఇచ్చే ఇంజెక్షన్ ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంజెక్షన్ ఇచ్చిన కొద్ది నిమిషాల్లోనే పసికందు శరీరం రంగు మారిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రి యాజమాన్యం గడువు ముగిసిన మందులు ఇచ్చిందని, దీనివల్లే తమ బిడ్డ చనిపోయాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇద్దరు ఆడపిల్లల తర్వాత పుట్టిన బాబు కావడంతో అల్లారుముద్దుగా చూసుకున్నామని తల్లిదండ్రులు కన్నీరుమున్నీర వుతున్నారు. శిశువు మృతి వార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రికి చేరుకుని ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆస్పత్రిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 24న యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాబ్ మేళా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 24న మెగా జాబ్ మేళా నిర్వహించబడనుంది. వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శనివారం సంబంధిత పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ వికలాంగుల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 12 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాలల అభ్యర్థులు కూడా పాల్గొనే వీలుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధృవపత్రాలు, బయోడేటా ప్రతులు తీసుకుని హాజరుకావాలని సూచించారు. ప్రతిభ ఆధారంగా తక్షణ నియామక అవకాశాలు కూడా లభించే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఉపాధి కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్, డాక్టర్ నహీదా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. వికలాంగుల సాధికారతకు తోడ్పడే ఈ మెగా జాబ్ మేళా ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని కళాశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ 5వ వార్డు కౌన్సిలర్ గొడుగు రజిత నాగరాజ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ గొడుగు రజిత నాగరాజ్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. వీరితో పాటు 5వ వార్డుకు చెందిన వేల్పుల రామచందర్, అవనిగడ్డ హిమవంతు, జట్టబోయిన సందీప్, బొజ్జం సాగర్, అల్లే రాజేష్, బొజ్జం సిద్ధూ, గొడుగు రాజేష్ తదితరులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్,ఫిబ్రవరి21నీలగిరి వార్త**

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కట్టుబడి ఉందని ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారంనాడు తెలంగాణ మీడియా అకాడమిలోని కాన్ఫరెన్సు హాలులో 2వ పాలకమండలి సమావేశం ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాలపై మోనోగ్రాఫ్స్ ముద్రించినట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. అకాడమి భవన నిర్వహణలో భాగంగా 250 మంది సీటింగ్ కెపాసిటీ గల ఆడిటోరియం అ÷–దదెకు ఇవ్వడానికి సమావేశంలో చర్చించగా కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలుపడం పట్ల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ కౌన్సిల్ సభ్యులు మీడియా అకాడమి భవన నిర్వహణలో భాగంగా ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తునే ఈ విధానం పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా మీడియా అకాడమి వెబ్ సైట్లో ఆయా తేదీలు, సమయ పాలనని పొందుపర్చాలని సూచించారు. అప్పుడే పూర్తి పారదర్శకత చేకూరుతుందని వారు వెల్లడించారు. అందుకోసం ప్రభుత్వ ఆధీనంలోని రవీంద్రభారతి, జె.ఎన్.టి.యూ., సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయాకు సంబంధించిన విధి, విధానాలను అధ్యయనం చేసి అ÷–దదెకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని మీడియా అకాడమి కార్యదర్శికి సూచించారు. ఈ పాలక మండలి సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ ఇంచార్జి హెడ్ డా. సునిల్ కుమార్ పోతన, దూరదర్శన్ కేంద్ర ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఎ. చాందిని, ఆల్ ఇండియా రేడియే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రమేష్ సుంకసారి, స్పెషల్ గెస్ట్ వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ బి.వి. కృష్ణాజీరావు, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థ నియామకాల్లో బిసి రిజర్వేషన్ల ఉల్లంఘన

**- మార్చి 4న నేరుగా పరిశీలించాలని కమిషన్ నిర్ణయం**

**హైదరాబాద్,ఫిబ్రవరి21నీలగిరి వార్త**

రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్ మరియు ఎస్‌పీడీసీఎల్ సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం బిసి కమిషన్ దష్టికి తీసుకువచ్చింది. ఈ అంశంపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. ఇందులో భాగంగా మార్చి 4వ వారంలో విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలోని విద్యార్థుల వివరాల సేకరణ వేగవంతం చేయాలని కమిషన్ అధికారులకు సూచించింది. రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం శనివారం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాల మాయ దేవి, పాల్గొన్నారు.

# తలసేమియా నివారణకు ముందస్తు పరీక్షలే మార్గం

**- ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం**

**సంకల్ప సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 21 :**

ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారానే తలసేమియా వ్యాధిని నివారించడం సాధ్యమవుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిపై ఖమ్మంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పాత బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. ఈ ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ ప్రతినిధులు, వైద్యులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహానా బేగం మాట్లాడుతూ... తలసేమియా అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని, ఇది క్యారియర్ స్టేజ్‌లో ఉన్నప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు. పిల్లల్లో ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్ర రక్తహీనత, జాండిస్ వంటి సమస్యలు తలెత్తుతాయని, అస్తమానం రక్తం ఎక్కించడం వల్ల వారి జీవితకాలం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్‌బీ ఎలక్ట్రోఫోరసిస్ (హెచ్‌బి ఎ2) పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చన్నారు. ముఖ్యంగా గర్భిణిలు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...తల సేమియా బాధితులను జబ్బు పడిన వారుగా కాకుండా 'క్లినికల్లీ ఛాలెంజ్డ్' వ్యక్తులుగా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఏఐ, రోబోటిక్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ జీన్ ఎడిటింగ్ ద్వారా భవిష్యత్తులో ఈ వ్యాధిని పూర్తిగా నయంచేసే అవకాశం ఉందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితుల వెనుక ఉండి నడిపిస్తున్న తల్లిదండ్రులను ఆయన 'సైలెంట్ హీరోస్'గా



అభివర్ణించారు. రక్తదానం చేయడం ద్వారా ఈ పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్ కార్యదర్శి డాక్టర్ సాయి భార్గవ్ మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు తరచుగా రక్త మార్పిడి అవసరమని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. వివాహం చేసుకోబోయే వారు ముందస్తుగా క్యారియర్ పరీక్షలు చేయించుకుంటే, తర్వాతి తరానికి ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులతో కలిసి తలసేమియా రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తలసేమియా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ కోటేశ్వర రావు, డాక్టర్ డి.నారాయణ మూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, డాక్టర్ నరేష్, ప్రముఖులు మమత, అనురాధ, సంస్థ ప్రతినిధులు పి.పావని, ఉదయభాస్కర్, రవిచందర్, వంశీ కిరిటి, రక్తదాతలు వంశీ, నవీన్, చిన్నారులు, తల్లిదండ్రులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- సర్పంచ్ లు సుపరిపాలన అందించాలి**

**- ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి**

**- నూతన సర్పంచ్ ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి-21:**

గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లకు పెద్ద బాధ్యత ఉంటుందని, రాబోయే 5 సంవత్సరాల పాటు బాధ్యత బాగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్పంచ్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యచరణపై ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. పంచాయతీ కనీస బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తే, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ అన్నారు. గ్రామ పారిశుద్ధ్యం పరిశీలించి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ



కార్యదర్శి పనితీరు చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉంటుంది అనే అంశాన్ని సర్పంచ్ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ దగ్గర అందుబాటులో ఉన్న నిధులు ఎలా ఖర్చు చేయాలో పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ పాలక వర్గం సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పని చేస్తేనే




అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామాలలో పన్ను వసూలుపై సర్పంచ్ శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పన్ను కట్టేలా ప్రజలను ప్రోత్సహించాలని, పన్ను ఎగవేత ఎట్టి పరిస్థితుల్లో సహించ వద్దని, పాత పన్ను బకాయిలు కూడా వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన గ్రామాలను దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పంచాయతీ పాలనపై సర్పంచ్ పట్టు సాధిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా సాధ్యం అవుతుందని అన్నారు. ఆర్థిక సంఘం నిధులు 33 కోట్ల రూపాయలు జిల్లాలో గ్రామ పంచాయతీ లలో జమ అయ్యాయని, వీటిలో 20 కోట్ల రూపాయలు గ్రామాలలో పారిశుద్ధ్య, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి టైడ్ గ్రాంట్ నిధులు, 13 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఉన్నాయని, మార్చి 31 వరకు మరిన్ని నిధులు జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులను దుబారా చేయకుండా సక్రమంగా వాడుకునేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడం వంటి పనులు కూడా అభివృద్ధి అవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు కూడా సరిగా అవుతుందో లేదో దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి రాంబాబు, అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ ఛైర్మన్ గా పుల్కం రాజు పదవి బాధ్యతలు స్వీకరణ అధికారిక కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణ అభివృద్ధికి నూతన దిశగా పురపాలక సంఘంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పురపాలక సంఘ ఛైర్మన్ గా పుల్కం రాజు శనివారం ఉదయం 10.00 గంటలకు అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. పదవీ స్వీకార అనంతరం పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన వర్గాలు వెల్లడించాయి. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని పుల్కం రాజు తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది ఇచ్చట మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్ పాలకవర్గం మున్సిపల్ అధికారులు



తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదు: యూత్ కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

**- ఫీజుల పేరుతో వేధింపులు ఆపాలి..**

**ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ అందేలా చూడాలి: న్యాత నవీన్**

**- హాల్ టికెట్ల సమస్యలపై విద్యార్థులకు అండగా యూత్ కాంగ్రెస్ యాజమాన్యాలకు న్యాత నవీన్ సూచనలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల హాల్ టికెట్ల జారీ విషయంలో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరుపై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తూ, హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై ఆయన స్పందించారు. విద్యార్థుల విద్యాభవిష్యత్తుతో ఆడుకునే ఏ విద్యాసంస్థనైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఫీజులు చెల్లించలేదన్న నెపంతో పరీక్షలకు దూరం చేయడం లేదా ఆఖరి నిమిషం వరకు ఆందోళన కలిగించడం అత్యంత దారుణమని, చదువు అనేది ప్రాథమిక హక్కు అని ఆయన గుర్తుచేశారు. ఫీజులకు సంబంధించిన ఆర్థిక పరమైన సమస్యలను యాజమాన్యాలు విద్యార్థులతో కాకుండా, తల్లిదండ్రులతో నేరుగా చర్చించి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలి తప్ప, విద్యార్థులపై ఒత్తిడి పెంచి వారిని మానసిక వేదనకు గురి చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ఎవరైనా కాలేజీ యాజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా నిరాకరిస్తే, వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, ఆ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసేలా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. వేములవాడలోని ప్రతి ఇంటర్ కాలేజీ బాధ్యతాయుతంగా వ్యవహరించి, అర్హులైన విద్యార్థులందరికీ సకాలంలో హాల్ టికెట్లు అందేలా చూడాలని ఆయన కోరారు. హాల్ టికెట్ విషయంలో ఏ విద్యార్థికి ఇబ్బంది ఎదురైనా వెంటనే తమకు సమాచారం అందించాలని, విద్యార్థుల పక్షాన యూత్ కాంగ్రెస్ నిరంతరం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.



# తండ్రి గుడిసెలు వేస్తే, తనయుడు గుడిసెలు తీపిస్తున్నారు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

దౌర్జన్యాలను అడ్డుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహా మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధు, బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు శంకర్ అన్నారు. క్యాతనపల్లి పురపాలక సంఘ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల అగ్గిరజేస్తున్న నేపథ్యంలో సుమన్ అరెస్ట్ అనంతరం బి.ఆర్.ఎస్ అలాగే సిపిఐ కౌన్సిలర్లను క్యాంపులకు తరలించారు. గెలుపొందిన ఓ కౌన్సిలర్ ఇంటి పై సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం దాడి చేసి విలువైన టెంట్ హౌస్, వేడుకల కోసం వినియోగించే సామాగ్రిని ధ్వంసం చేశారని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మిర్యాల రాజిరెడ్డి సహా పలువురు నాయకులు శనివారం ఉదయం బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ లపై మండిపడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు సింగరేణి సంస్థ అధికారులు ఉద్యోగులను వాడుకుంటూ కౌన్సిలర్ల ఇళ్లపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దశాబ్దాల క్రితం పొట్ట చేత పట్టుకొని గ్రామాల నుంచి వచ్చి బొగ్గు గనుల్లో రక్తం ధారపోసి సింగరేణి సిరుల తల్లి సిరులు అందించింది కార్మికులు అని అన్నారు. వలస వచ్చిన కార్మిక కుటుంబాలకు తదనంతరం నౌకర్ లకు నోచుకోక మరో ప్రాంతానికి వెళ్ళలేక ఈ నెలను నమ్ముకొని ఇక్కడే అనేక కుటుంబాలు ఉంటున్నాయి అని అన్నారు. అలాంటి కుటుంబాల పై



రాజకీయ కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతూ ఉద్యోగులను ఉసిగొల్పుతున్నారని అన్నారు. తమ విధులను సక్రమంగా నిర్వహించాల్సిన పోలీసులు అక్రమంగా వ్యవహరిస్తున్నారని పోలీస్ వ్యవస్థ పై తీవ్రంగా ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు జీతాలు ఇవ్వలేని స్థితికి చేరిందని సింగరేణి సంస్థ కాంగ్రెస్ ఖజానాగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ క్యాతనపల్లి మున్సిపల్ సొంతం చేసుకోవాలని అరాచకం చేస్తున్నారని అన్నారు. కాకా వెంకటస్వామి గుడిసెలు వేసి నీడ ఇచ్చారని మంత్రి వివేక్ గుడిసెలు తీసివేయాలని ఆదేశాలు ఇస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

# భర్త బిఏ .ఎల్ఎల్ బి.. భార్య బికాం రాజన్న సన్నిధిలో భిక్షాటన

**- చదువుల 'సిరి' ఉన్నా విధి రాతలో 'భిక్షాటన**

**- వేములవాడ రాజన్న సన్నిధిలో కన్నీటి గాథ!**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పుణ్యక్షేత్రం వేములవాడ. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆ రాజరాజేశ్వరుని సన్నిధిలో ఇప్పుడు ఒక దీన గాథ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. కాన్వెంట్ చదువులు, ఉన్నత డిగ్రీలు ఉన్నా కాలం చేసిన గాయానికి ఆ దంపతులు నేడు యాచకులుగా మారారు అనర్గళంగా ఇంగ్లీష్.. ఆశ్చర్యపోయిన అధికారులు!వేములవాడ ఆలయ పరిసరాల్లో భిక్షాటన చేస్తున్న వారికి పోలీసులు, అధికారులు కలిసి ఇటీవల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ గుంపులో ఉన్న ఒక జంటను పలకరించిన అధికారులకు నోట మాట రాలేదు. వారు మాట్లాడుతున్న అనర్గళమైన ఇంగ్లీష్, వారి ఆహార్యం చూసి అవాక్కయ్యారు.లి

**భర్త జలంధర్ రెడ్డి లా (న్యాయ) పూర్తి చేసిన విద్యావంతుడు.**

భార్య శిరీష: బీకాం కంప్యూటర్స్ చదివిన పట్టభద్రురాలు.కరీంనగర్‌కు చెందిన ఈ దంపతులు ఇక్కడికి ఎందుకు వచ్చారో తెలిస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది భార్య ఆరోగ్యం క్షీణించడంతో, ఆమెకు తోడుగా ఉంటూ రాజన్నే దిక్కని నమ్మి ఇక్కడికి వచ్చారు చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ఆ దేవుడి ప్రసాదంతోనే కడుపు నింపుకుంటున్నారు నేటి కాలంలో చిన్న కారణాలకే విడిపోతున్న జంటల మధ్య.. భార్య కోసం సర్వం వదులుకుని అండగా నిలిచిన ఆ భర్త ప్రేమ చూసి అధికారులు సైతం భావోద్వేగానికి లోనయ్యారు ఆస్తులున్నా ఆదరణ కరువైన వృద్ధులు కేవలం ఈ దంపతులే కాదు అక్కడ సుమారు 100 మందికి పైగా యాచకులు ఉన్నారు వారిలో అత్యధికులు వృద్ధులే వారి గాథలు వింటే సమాజం ఎటు వెళ్తుందో అర్థం కావట్లేదు కన్నపిల్లల వేధింపులు కొందరు కొడుకులు, కోడళ్లు పెడుతున్న హింస భరించలేక ఇక్కడికి చేరారు.భయం నీడలో ఇంటికి వెళ్తే పిల్లలు కొట్టి చంపుతారేమో అన్న భయంతో రాజన్నను ఆశ్రయించారు దిక్కులేని స్థితి ఆస్తులు ఉన్నాయి అంతస్తులు ఉన్నాయి కానీ మమ్మల్ని ప్రేమించే మనసున్న మనుషులు లేరు అందుకే మా రాజన్నే మమ్మల్ని సాదుతున్నాడు" అంటూ ఆ వృద్ధులు బోరున విలపించడం అక్కడి వాతావరణాన్ని విషాదంలోకి నెట్టింది ఉన్నత చదువులు చదివిన జలంధర్ రెడ్డి, శిరీషల కథ మన విద్యావ్యవస్థకు, సమాజానికి ఒక హెచ్చరిక.ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం మనిషిని ఎంతటి స్థితికైనా దిగజార్చగలవని, కానీ ఆ




కష్టాల్లోనూ వీడని వారి బంధం ఒక గొప్ప పాఠమని ఈ ఘటన నిరూపిస్తోంది.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల అబద్ధపు ప్రచారాలు వైస్ చెర్మన్ కనికరపు రాకేష్

**- దళితుల కోసం పదేళ్లలో చేసిందేమిటి? - రాజన్న సాక్షిగా బీఆర్ఎస్‌ను నిలదీసిన కనికరపు రాకేష్ - ప్రాంతంతో సంబంధం లేని నేతలతో రాజకీయాలా? బీఆర్ఎస్ తీరుపై తీవ్ర ఆగ్రహం**

**- ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి ఫోటోలకు ఫోజులిచ్చి మాయమయ్యే నాయకులను ఇప్పటికే తిరస్కరించారు**

**- ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతల ఆత్మన్యూనతా భావం: వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకటన**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ఉనికి కోసం పాకులాడుతున్న బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన ఆ పార్టీ నాయకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న రాజకీయం పట్ల ప్రజలు విసుగు చెందారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న నాయకులు, ఏనాడో కాలం చెల్లిన పార్టీలో ఎలా ఉంటారని ప్రశ్నిస్తూ, ప్రజా క్షేత్రంలో ఉండి పని చేయాలనే ఉద్దేశంతోనే ఎందరో నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని, దీన్ని పార్టీ మార్పుగా కాకుండా ప్రజల వైపు వేసిన సామాజిక అడుగుగా చూడాలని రాకేష్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల చేరికపై ఆ పార్టీ నేతలు చేస్తున్న రాద్ధాంతం వారిలోని ఆత్మన్యూనతా భావానికి, ఓటమి భయానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దళితుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని, పదేళ్ల కాలంలో దళితులకు మీరు చేసిందేమిటి? మీరు నిర్మించిన దళిత గడపల నాణ్యత ఎంత? దీనిపై రాజన్న గుడి ముందే బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన పత్రిక ప్రకటనలో సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి, ఫోటోలకు ఫోజులిచ్చి మాయమయ్యే నాయకులను వేములవాడ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, అందుకే మొన్నటి ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం చేశారని గుర్తు చేశారు. వేములవాడ గల్లీ గల్లీ తెలిసిన నాయకులం మేము, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములమవుతుంటే.. కనీసం ఇక్కడి వార్డుల పేర్లు కూడా తెలియని వ్యక్తులను తెచ్చి ప్రెస్ మీట్లు పెట్టించడం బీఆర్ఎస్ రాజకీయ ఖాళీతనానికి పరాకాష్ట అని విమర్శించారు. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన రోడ్లు, బ్రిడ్జులు, డ్రైనేజీ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తోందని, ప్రజల్లో వస్తున్న మార్పే



అభివృద్ధికి నిదర్శనమని రాకేష్ పేర్కొన్నారు. ప్రజల కడుపు నిండితే బీఆర్ఎస్ నాయకులకు కడుపులో మంట ఎందుకని, అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారని, మాటలతో రాద్ధాంతాలు చేయడం కాదు.. అభివృద్ధి చేసే దమ్ముంటే నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత వేగంగా, వేములవాడను ఆదర్శవంతమైన పట్టణంగా మారుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డును అమ్ముకున్నారా...?

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో 28వ డివిజన్ కిసాన్ నగర్ కాలనీవాసుల గోస ,30 సంవత్సరాల నుండి కాలనీవాసులు నడుస్తున్నటువంటి రోడ్డును గత బిఆర్ఎస్ పాలకులు అక్రమంగా కబ్జా చేసినారు .అని 16. 2.26 తేదీ రోజున కలెక్టర్ కు కాలనీవాసులు ఫిర్యాదు చేయడం జరిగింది. కిసాన్ నగర్ 28వ డివిజన్లో 30 సంవత్సరాల నుంచి నడుస్తున్న టువంటి రోడ్డును టిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ పాలకులు కొంతమంది వ్యక్తులతో చేతులు కలిపి కుమ్మక్కై అమ్ముకున్నారని ప్రజల ఆరోపణ.. కబ్జా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి అదేవిధంగా మేము నడుస్తున్నటువంటి రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడను కూలగొట్టి కాలనీవాసులు నడవడానికి దారి ఇవ్వాలని ప్రభుత్వాధికారులను కోరుతున్నా కాలనీవాసులు అదేవిధంగా డివిజన్ లో ఆ కాలనీలో ఉన్నటువంటి 30 కుటుంబాలు సంబంధించిన మోరి నీళ్లు పోటానికి దారి లేదు. చివరగా ఉన్నటువంటి ఈ యొక్క గోడ అడ్డంగా వేయటం ద్వారా మోరి నీళు వెళ్ళకుండా ఇబ్బందికరంగా మారింది 30 కుటుంబాల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మున్సిపల్ అధికారుల కు కంప్లైంట్ చేసిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని కాలనీవాసుల ఆరోపణ, వర్షాకాలం వస్తే ఇంట్లోకి మోరి నీళ్లు వస్తాయని అంటున్నారు, నీళ్లు పోవడానికి దారి లేదు నడవడానికి రోడ్డు



లేదు అని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఈ సమస్యను పరిష్కరించకపోతే రోడ్డుకెక్కి ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు. కార్యక్రమంలో కాలనీ కి సంబంధించిన వాసులు కనుకుల మహేష్ కుమార్ శ్రీనివాస్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో శనివారం జరిగిన పలు శుభకార్యాలు, వివాహ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఇచ్చట కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మూడపల్లి గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేలుకల తిరుపతి,కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్,ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం,ఉప సర్పంచ్ మూల మహేందర్ పుల్కం లచ్చయ్య,నీరటి ప్రసాద్,వట్టిమళ్ళ రవి,బొజ్జ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే సవాల్ స్వీకరించి వచ్చిన నేతలు అరెస్ట్: తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**

స్థానిక ఎమ్మెల్యే విసిరిన సవాల్‌ను స్వీకరించి, చర్చకు సిద్ధమై సరస్వతి శిశు మందిర్ వద్దకు చేరుకున్న ప్రతిపక్ష నేత మాజీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.సవాల్ – ప్రతిసవాల్: గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే మరియు ప్రతిపక్ష నేతల మధ్య రాజకీయ ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే విసిరిన సవాల్‌ను స్వీకరిస్తూ, నిజానిజాలు తేల్చుకునేందుకు సదరు నేత సరస్వతి శిశు మందిర్ వద్దకు చేరుకున్నారు.పోలీసుల మోహరింపు: శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగానే 144 సెక్షన్ అమలు చేశారు.అరెస్ట్: నేత శిశు మందిర్ ప్రాంతానికి చేరుకోగానే పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించారన్న కారణంతో ఆయనను అదుపులోకి తీసుకుని, అక్కడి నుండి తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయన అనుచరులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.



# మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షులు కాకర్ల నారాయుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. . ఈ సమావేశంలో 29 శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల పై వారితో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. గత మూడు నెలల కిందట నుంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చించి వాటిపై ఎంపీపీ నారాయుడు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీరమల్ల నారాయుడు, నూతంగి రేఖ జడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి ఎంపీడీవో టి బి వి రమణ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మాజీ హోంమంత్రి తానేటి వనితను కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా తోట రామకృష్ణ నియమితులైన సందర్భంగా ఎర్నగూడెం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ హోమ్ శాఖ మంత్రి వర్యులు గోపాలపురం వైసిపి ఇన్చార్జ్ తానేటి వనిత ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన తోట రామకృష్ణ.



# తోట త్రిమూర్తులని కలిసిన తోట రామకృష్ణ

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా తోట రామకృష్ణ నియమితులైన సందర్భంగా మండపేట నియోజకవర్గ వైస్సార్ పార్టీ రాష్ట్ర సభార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ తోట త్రీమూర్తు ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి , వెంకటేశ్వర స్వామి ప్రతిమ అందచేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన తోట రామకృష్ణ మిత్ర బృందం.



# తాడేపల్లిగూడెం పురపాలక సంఘం నుండి సేకరించిన వ్యర్థాల నుండి వర్మి కంపోస్ట్ తయారీ

**తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 21 నీలగిరి వార్త ప్రతినిధి**

తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ద్వారా ఇంటింటి వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పొడి వ్యర్థాలు (డ్రై వేస్ట్) మరియు తడి వ్యర్థాలు (వెట్ వేస్ట్) విభజన చేసి సేకరించిప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్తను పెద తాడేపల్లి బారతీయ విద్యా భవన్స్ వెంకట్ ఎకో ఫెర్టిలైజర్స్ వద్ద వర్మి కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఈ కేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియను కమిషనర్ .ఎం ఏసుబాబు పరిశీలించారు ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూఈ వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియలో తడి వ్యర్థాలను విచ్ఛిన్నం చేసి, వర్మి (వానపాములు) (వర్మిక్యులేట్) ద్వారా కంపోస్ట్ తయారు చేయడం ఈ కంపోస్ట్ వ్యవసాయంలో అధిక దిగుబడికి నాణ్యమైన పంట ఉత్పత్తి కి,సురక్షిత కలుషితం కానీ ఆహారం పొందడానికి రైతులు ఉపయోగించడానికి అనుకూలంగా ఉంటుంది అని మున్సిపల్ కమిషనర్ తెలియచేశారు.



# పరిసరాలు శుభ్రత అందరి బాధ్యత ఎమ్మెల్యే ముప్పిడి






**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . శనివారం కొవ్వూరు పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర జీరో వేస్ట్ లెటర్ గవర్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొవ్వూరు పురపాలక సంఘ కార్యాలయం నుండి విజయ విహార్ సెంటర్ మీదగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్లాస్టిక్ వాడకూడదు అనే నినాదాలతో ప్రజా ప్రతినిధులు ఎక్చైజ్, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన సమావేశం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ ని వాడకూడదని ప్లాస్టిక్ రహితం చేసేందుకు అందరూ సహకరించాలని తడి చెత్తకు పొడి చెత్తకు వేరువేరుగా డబ్బాలు ఉపయోగించాలని ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్ తొందర్లోనే ఏర్పాటు చేస్తామని డాక్టర్ల కొరత తొందర్లోనే భర్తీ చేస్తామని విద్యా వైద్యం ప్రతి ఒక్కరికి అందించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతని ప్లాస్టిక్ ను వాడకూడదని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆస్పత్రుని పరిశీలించే చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వైద్యం సరిగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు కంత మణి రామకృష్ణ, జనసేన ఇన్చార్జి టీవీ రామారావు అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివ రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ పిల్లలమర్రి మురళీకృష్ణ, బోడపాటి ముత్యాలరావు కె నవ్య జొన్న బాలకృష్ణ ఎక్చేంజ్ సీఐ జి సత్యనారాయణ, ఆస్పత్రులు సూపండెంట్ పురపాలక ఆసుపత్రి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల వంటావార్పు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొవ్వూరు పట్టణం లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద బ్యాంకు పరిధిలోని సహకార సంఘం ఉద్యోగులు శనివారం తమ డిమాండ్లు పరిష్కరించాలని నిరసన తెలియజేసి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మేరు సొసైటీ కార్యదర్శి కరిబండి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు సహకార సంఘాల ఉద్యోగస్తులు రెండో రోజు సమ్మెలో పాల్గొన్నామని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం సమ్మెను కొనసాగుతుందని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు పెంచాలని జీవో నెంబర్ 36ని వెంటనే అమలు చేయాలని 2019 తర్వాత నియమించిన సిబ్బందిని పర్మినెంట్ చేయాలని 2019-24 వేతన సవరణ అమలు చేయాలని గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్టం ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని డిఎల్ఎస్ఎస్ ద్వారా ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సొసైటీ లాభనష్టాల సంబంధం లేకుండా సిబ్బందికి జీతాలు చెల్లించాలని అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఐదు లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని సర్వీసులో మరణించిన ఉద్యోగులను ఆదుకోవడానికి రు. 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ. గత కొంతకాలంగా



ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియ జేశాం కానీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చావా ప్రసాద్, అమజాల నాగేశ్వరరావు, పసలపూడి రవికుమార్,బైపిన సాయి రామకృష్ణ, హర్ష వర్ధన్ సహకార సంఘ ఉద్యోగస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగ నోట్లు ముఠా గుట్టురట్టు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : దొంగ నోట్లు మార్పిడి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ముఠా ను కొవ్వూరు రూరల్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.దొంగ నోట్లు కేసులో ముగ్గురు అరెస్టు 1.45 లక్షల విలువైన నకిలీ నోట్లు స్వాధీనం ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు గోపాలపురం మండలం కరకపాడు గ్రామానికి చెందిన జక్కు శివాజీకి జైల్లో పరిచయమైన ఏలేటి చంద్రశేఖర్ లాగు శీను వీళ్ళు ముగ్గురు కలిసి ఒక వ్యక్తికి రూపాయికి ఏడు రూపాయలుదొంగ నోట్లు ఇస్తామని చెప్పడంతో ఆ వ్యక్తిని కొవ్వూరు మండలం కాపవరం తిరుమల స్కూల్ వద్దకు రమ్మని చెప్పడంతో ఆ వ్యక్తి నుండి లక్ష యాభై వేలు రూపాయలు తీసుకుని 15 లక్షల దొంగ నోట్లు ఇచ్చి వెళ్లిపోయారు. తీసుకున్న వ్యక్తి నోట్లను చూడగా వాటి పై బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండడంతో కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ శ్రీహరి కేసు నమోదు చేశారు. ఎస్ఎస్ శ్రీహరి మాట్లాడుతూ డీఎస్పీ జి దేవకుమార్ పర్యవేక్షణలో సీఐ విజయబాబు ఆధ్వర్యంలో కేసును దర్యాప్తు చేయగా ఈనెల 20వ తారీఖున ప సమాచారం రావడం సమాచారం మేరకు వారి ఎస్సై శ్రీహరి సిబ్బంది తో కొవ్వూరు గామన్ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఏలేటి చంద్రశేఖర్ లాగు శీను బొల్లిపో తేజ పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకుని తనిఖీ చేస్తే వారి వద్ద నుండి రు 1.45 లక్షలు



500 రూపాయలు దొంగ నోట్లను రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని ఐదుగురు ముఠా సభ్యులలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని. ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ పంపమని ఎస్సై తెలిపారు పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం కు చెందిన శేఖర్, జంగారెడ్డిగూడెం కు చెందిన లాగు శ్రీను, కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు కు చెందిన బొలిపో తేజ ఉన్నారు.

# గృహ నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు ఇంద్రమ్మ కాలనీ సచివాలయం నందు శనివారం పెండింగ్ లో ఉన్న గృహ యజమానులకు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్(పీడీ )అధికారి నాతీ బుజ్జి పాల్గొన్నారు, కార్యక్రమం అనంతరం గత కొంత సంవత్సరాలుగా గృహ నిర్మాణ పనులను ఆపవేసి ఉన్నటువంటి గృహ యజమానులకు ప్రభుత్వం మీ నూతన గృహ నిర్మాణానికి అనేక సౌకర్యాలు అందిస్తుందని ఈ ఉగాది కల్లా మీ యొక్క సొంత ఇంటికాలను నెరవేర్చుకునే విధంగా ప్రతి యజమాని గృహ నిర్మాణాలను ప్రారంభించాలని ఆమె కోరారు, ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ మాట్లాడుతూ సుమారుగా 20 సంవత్సరాలు దాటుతున్న కూడా ఇప్పటికి కూడా గృహ నిర్మాణాలు పూర్తి చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు, గృహం నిర్మాణాలపై ప్రభుత్వం అనేక రకాలుగా కృషిచేస్తుందని గృహ నిర్మాణాలు చేసుకునే వారికి సచివాలయంలో కానీ డ్వాక్రాలో కానీ ఎటువంటి ఆటంకాలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వారికి ఏ విధమైన బిల్లులు పెండింగ్లో ఉన్నా కానీ అధికారులతో చెప్పి ముందుకు వెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు, ఇంటి యజమానులు ఉగాది కల్లా గృహనిర్మాణాలను పూర్తి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో



జిల్లా అధికా రులు ఈ ఈ . సిహెచ్ వేణుగోపాల స్వామి, డీఈ కేఎస్ చక్రవర్తి ఏఈ ఆర్ శివ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీ డిఆర్డిఏ ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్

ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్దతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట. ఇప్పుడు ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

## కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది

‘ధమాకా’ తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ– అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన ‘భగవంత్ కేసరి’ హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.’స్కంద’ ‘ఆదికేశవ’ ‘ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్’ ‘గుంటూరు కారం’ ‘రాబిన్ హుడ్’ ‘జూనియర్’ ‘మాస్ జాతర’ ‘పరాశక్తి’ ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!




## రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా



తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. “నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?” అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. “కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు” అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆగిపోవాలని ఆమె స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టే భావించాలి.




## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రీయ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

## భార్యపై ప్రేమను చాటుకున్న నిక్ జోనస్ తన భార్య, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా

సంస్కృతిని గౌరవిస్తూ ఆయన చేసిన ఈ పని ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. పురుషులు కూడా ఇలా చేయవచ్చా? అని అందరూ ఆశ్చర్యపోయేలా చేసిన ఆ విశేషాలేంటో చూద్దాం.. ఆయన ఒక గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్. ఆమె ప్రపంచం మెచ్చిన భారతీయ నటి. వీరిద్దరి జోడీ అంటేనే ఒక సెలబ్రేషన్. తాజాగా ఆ పాప్ సింగర్ తన భార్య నటిస్తున్న ‘ద బ్లఫ్’ సినిమాలోని ‘బ్లడీ మేరీ’ పాత్రకు గుర్తుగా ఒక కాక్టెయిల్ తయారు చేస్తున్న వీడియోను షేర్ చేశారు. అయితే, అందరి దృష్టి ఆ కాక్టెయిల్ మీద కంటే ఆయన మణికట్టుపై ఉన్న ఒక నల్లపూసల గొలుసు మీదకు వెళ్లింది. హిందూ సంప్రదాయంలో కేవలం మహిళలు మాత్రమే ధరించే మంగళసూత్రాన్ని ఆయన బ్రాస్‌లెట్ రూపంలో ధరించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పాప్ స్టార్ మరెవరో కాదు.. నిక్ జోనస్. సాధారణంగా మంగళసూత్రం అంటే వివాహితలకు చిహ్నం. నల్లపూసలు, బంగారు సూత్రాలతో ఉండే ఈ పవిత్ర బంధం ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో సోనమ్ కపూర్ తన రాశి చక్రంతో కూడిన మంగళసూత్రాన్ని ఎంచుకోగా, ఆలియా భట్ తన హారంలో ఇన్ఫినిటీ గుర్తును చేర్చుకుంది. రాధికా మర్చంట్ సైతం తన మంగళసూత్రాన్ని బ్రాస్‌లెట్‌గా ధరించి ఆశ్చర్యపరిచింది. అయితే, ఇప్పుడు నిక్ జోనస్ దానిని ధరించడం ద్వారా ఒక సరికొత్త చర్చకు తెరలేపారు.పెళ్లయిన వస్తువులను, గుర్తులను కేవలం మహిళలు మాత్రమే ధరించాలా? అనే చర్చ ఎప్పటి నుంచో ఉంది. చాలామంది పురుషులు పెళ్లి ఉంగరాలను కూడా పెట్టుకోవడానికి ఇష్టపడని ఈ రోజుల్లో, నిక్ జోనస్ తన భార్య దేశపు సంప్రదాయాన్ని తన మణికట్టుపై ధరించడం విశేషం. ఇది కేవలం స్టైల్ కోసం చేసిన ప్రయత్నం కాదు, తన భార్య నమ్మకాల పట్ల ఆయనకు ఉన్న గౌరవానికి, ప్రేమకు నిదర్శనం. భార్యాభర్తలు ఇద్దరూ సమానమే అనే భావనను ఆయన ఈ చిన్న చర్య ద్వారా చాటిచెప్పారు. నిక్ జోనస్ ప్రభావంతో ఇప్పుడు పురుషుల మంగళసూత్ర బ్రాస్‌లెట్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని ప్రముఖ జ్యువెలరీ డిజైనర్లు చెబుతున్నారు. చాలామంది పురుషులు ఇప్పుడు తమ సంబంధాల్లో సమానత్వాన్ని కోరుకుంటున్నారని, అందుకే ఇలాంటి ఆభరణాల పట్ల ఆసక్తి చూపిస్తున్నారని ‘డిఐ డిజైన్స్’ ఫౌండర్ దిశా షా పేర్కొన్నారు. త్వరలోనే పురుషుల కోసం ప్రత్యేకంగా మంగళసూత్ర కలెక్షన్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆమె వెల్లడించారు. లోకమంతా టెక్నాలజీ, ఆధునికత వైపు పరుగులు తీస్తున్నా.. తమ మూలాలను, ఎదుటివారి సంస్కృతిని గౌరవించడమే నిజమైన ప్రేమ అని నిక్ జోనస్ నిరూపించారు. కేవలం సినిమా ప్రమోషన్ కోసం కాకుండా, మనసు నిండా ఉన్న ప్రేమతో ఆయన చేసిన ఈ పనికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

